# ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించిన కలెక్టర్


16లో...

**గర్భిణీస్త్రీల వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్**

*గూడూరు, ప్రభాతవార్త*

గూడూరు సిహెచ్‌సితో పాటు మండలం లోని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం ఆకస్మి కంగా సందర్శించారు. తొలుత అయోధ్యా పురం పిహెచ్‌సిని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రి నిర్వహణ తీరును పరి శీలించారు.




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 23, జనవరి 2024 16 పేజీలు


# వైభవంగా బాలరాముడి ప్రతిష్ఠ



- అద్వితీయ ఘట్టం వేళ పులకించిన భక్తులు, శ్రీరాముడికి జేజేలు
- రామనామ స్మరణతో మార్మోగిన ఆలయ పరిసరాలు
- నగరంలో భక్తి పారవశ్యం
- ఆలయాల్లో పూజలు, అన్నదానాలు
- జిల్లా వ్యాప్తంగా శోభయాత్రలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు

*ప్రభాతవార్త, వరంగల్ :*

జిల్లాలో ఎక్కడ విన్న రామనామమే.. ఎక్కడ చూసిన రాముడు భక్తులే.. పురవీధుల్లో ఎక్కడ చూసిన శ్రీరాముడి సంకీర్తనలే అంతా రామమయం..అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం నయనాందకరంగా సాగింది. సోమవారం మధ్యాహ్నం అభిజిత్ ముహూర్తాన సరిగ్గా 12.29 నిమిషాలకు జగదభిరాముడు చిరుదరహాసంతో భక్తకోటికి కనువిందు చేశాడు. కోట్లాది ప్రజల వందల ఏళ్ల నాటి కల సకారమైంది. ఈ సమమంలో భక్తకోటి ప్రజలు రామ..నీ రూమమెంతో మధురం అంటూ తరించిపోయారు. జై శ్రీరామ్ నినాదంతో ఆయోధ్య మార్మోగింది. ఈ అద్భుత క్షణాలను నేరుగా అస్వాదించలేక పోయిన వారు పలు చానళ్ల ప్రత్యక్ష ప్రసారం చేయడంతో ఇళ్లలో టీవీలకు అతుక్కుపోయి కార్యక్రమం ఆసాంతం వీక్షించారు.

### ఆలయాల్లో పూజలు

**అయోధ్య బాలరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ జరిగిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతవరణం నెలకొంది. ఆలయాలు, నివాస ప్రాంతాలు, వ్యాపార సముదాయాలు, కాలనీలు, విద్యాలయాలు అంతా రామమయం అయ్యాయి. పలు చోట్ల రాముడి, సీత, లక్ష్మణుడి వేషధారణలతో భారీ ర్యాలీలు, శోభ యాత్రలు నిర్వహించారు. కూడళ్ల వద్ద టపాకాలు కాలుస్తూ నృత్యాలు చేస్తు సంబురాలు చేసుకున్నారు. పలు చోట్ల ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్కీన్ ద్వారా లైవ్‌లో వీక్షించించి తన్మయత్వం పొందారు.**



వివరాలు 2 లో..

# గ్రామాల్లో ఏరులై పారుతున్న .... మద్యం

2 లో..

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*

మండల కేంద్రంలో రెండు మద్యం షాపులు ప్రభుత్వ ఆధీ నంలో నడు స్తున్న క్రమంలో నిబం ధనలకు విరుద్ధంగా నడు స్తున్నాయి పర్మ నెంట్ రూపంలో కనీస సౌకర్యాలకు దూరంగా ఉన్నాయి. అలాగే మద్యం షాపు యజ మానులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రించ డంపై మద్యం




- పర్మినెంట్ రూములో కనీస సౌకర్యాలు శూన్యం
- మద్యం మత్తులో యువత, సోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

వివరాలు 2 లో..

# పిల్లలపై కుక్కల దాడి ఘటన.. కలిచివేసింది

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆస్పత్రిలో చిన్నారికి పరామర్శ**

*ప్రభాతవార్త, వరంగల్ :*

నగరంలో పిల్లలపై కుక్కల దాడి ఘటన తనను కలచి వేసిందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్‌లోని ఎల్‌బీ నగర్‌లో ఆదివారం జరిగిన కుక్కల దాడితో గాయపడి పట్టణంలోని గార్డియన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని మంత్రి సోమ వారం పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పిల్లలను ప్రభుత్వ పరంగా చికిత్స అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమన్నారు. కుక్కలు, కోతుల నియంత్రణకు తగు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, సీఎంహెచ్ఓ డాక్టర్



16లో...

# గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

**మొదటి పేజి తరువాయి :**

షాపులకు మించి మద్యం దుకాణాలు ఉన్నాయి. మండలంలో 19 గ్రామాలకు ప్రతి ఒక్క విలేజ్‌లో రెండు నుండి 15 షాపుల వరకు మద్యం షాపులు జోరుగా సాగిస్తున్నారు. అదే క్రమంలో ప్రభుత్వము మారినపపటికీ మద్యం దుకాణాలు మారక పోవడం చర్చంశంగా మారింది. ఎటీఎం లాగానే గ్రామాల్లో మద్యం ఎనీ టైం మద్యం దొరకడానికి ఫుల్ సెక్యూరిటీగా ఉంది. యువత మద్యం దొరకడం వల్ల యువత పక్కదారి పట్టడమే కాకుండా కుటుంబాలు చిన్నాభిన్నం అవు తున్నాయి. చిన్న వయసులో మద్యానికి బానిసై చదువులపై కుటుంబాలపై ఆసక్తి చూపడం లేదు గ్రామాల్లో పాఠశాలలో పాత ఇండ్లు అడ్డగా మార్చుకొని విలాస వంతలకు అల వాటు పడుతున్నారు. అలాగే మధ్యతరగతి కుటుంబాలు నాలుగు గంటలకే మద్యము దుకా నాలు తెరవడంతో ఉదయం పూట మద్యం తాగుతూ ఆరోగ్యం చిన్నాభిన్నం చేసు కుంటు న్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులపై నిర్లక్ష్య వైఖరి చేయడం వల్ల బెల్టు షాపులు విచ్చలవిడిగా అమ్ముచున్నారు. బెల్ట్ షాపుల యజమానుల వద్ద నుండి ఎక్సైజ్ ఉద్యోగస్తులకు కొంత నగదు ముట్టడం వల్ల చూసి చూడనట్టుగా వ్యవహ రిస్తున్నారని గ్రామస్తులు తెలియ జేస్తున్నారు. అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పర్మనెంట్ రూంలో కనీస సౌకర్యాలు లేనందున ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎక్సైజ్ ఉద్యోగాలు కనీసం మద్యం దుకాణాల యజ మానుల, షాపులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న క్రమంలో మద్యం ప్రియులు ఎక్సైజ్ ఉద్యోగులపై మండి పడు తున్నారు. ఒకప్పుడు గుడుంబా వ్యవహారంపై తర్జుమా చేస్తున్న క్రమంలో మద్యం దుకాణాలపై నిర్లక్ష్య వైఖరి ఎందుకని ప్రశ్నిస్తున్నారు. పర్మనెంట్ రూమ్ దగ్గర ఫుడ్‌లో ఈగలు దోమలు పడడమే కాకుండా ఆయిల్‌తో పాటు ఇతర మిగిలిన చాపలు చికెన్ బోటి మొదలగు నాన్ వెజ్ నాణ్యతో కోల్పోవడమే కాకుండా వాటిపై అధికారులు దృష్టి సారించాలని, వెంటనే సంబంధిత అధికారులు బెల్ట్ షాపులను, వైన్ షాప్‌లపై చర్య తీసుకొని పర్మెమెంటు రూములపై నిఘా పెంచాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## నందనం సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్ మృతి

### నివాళులర్పించిన డిసిసిబి చైర్మన్,వివిధ పార్టీల నాయకులు

ఐనవోలు,ప్రభాతవార్త



ఐనవోలు మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు,నందనం సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు.కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల పాత్ర పోషించిన ఆయన మాజీ మండల అధ్యక్షుడిగా,గతంలో ఎంపీటీసీగా గెలుపొంది ప్రజలకు సేవ అందించారు.అలాగే శ్రీమల్లికార్జునస్వామి ఆలయ మాజీ చైర్మన్, ప్రస్తుతం నందనం సొసైటీ డైరెక్టర్,బిఆర్ఎస్ నాయకుడిగా పని చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.సీనియర్ నాయకులు శ్రీనివాస్ మృతి చెందిన సమాచారం తెలుసు కున్న డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,ఎంపీపీ మార్నేని మధు మతితో పాటు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆయన పార్థివ దేహాన్ని సంద ర్శించి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపి కన్నీటి పర్యంత మయ్యారు.

**మృతుడి కుటుంబానికి పరామర్శ...**

ఐనవోలు మండల కేంద్రానికి అనుముల శ్రీను రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,ఎంపీపీమార్నేని మధుమతి సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. పరామర్శలో జడ్పీ కో ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ ,బిఆర్ఎస్ మండల నాయకులు మునిగాల సమ్మయ్య,సర్పంచ్ జన్ను కుమార స్వామి, సొసైటీ డైరెక్టర్ చింత బాబు,గ్రామ పార్టీ అధ్యక్షుడు పరమేష్ తదితరులు ఉన్నారు.

## జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు

హసన్‌పర్తి, ప్రభాతవార్త :



హనుమకొండ జిల్లా హాజన్‌పర్తి ఎంపీడీవో కార్యాల యంలో సోమ వారం జరిగిన జనరల్ బాడీ సమా వేశంలో మెడికల్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, ఎలక్ట్రిసిటీ, ఎడ్యు కేషన్, మిషన్ భగీరథ, అగ్రి కల్చల్ అధికారుల సమక్షంలో జనరల్ బాడీ మీటింగ్ జరి గింది. ఈ మీటింగ్‌లో వర్ధన్నపేట సభ్యుడు విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్.నాగరాజు పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీత, జడ్పీటీసీ రేనుకుంట్ల సునీత, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో వివిధ శాఖల ఉన్నతాధికారులు సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పీసర శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో బైక్ అదుపుతప్పి ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



ముల్క నుర్ రోడ్డులోని పెట్రోల్ పంపు దగ్గర అదుపు తప్పి ఇద్దరు యువ కులు ఎండి.రియాజ్, ఆల కుంట ప్రవీణ్ అనే వ్యక్తులు. దామెర గ్రామం మండలం ఎల్కతుర్తి గ్రామా నికి చెందిన వారు కాగా వారు టీఎస్ 03 ఎఫ్‌బీ 2092 పల్సర్ 220 బైక్‌పై వెళుతున్న క్రమంలో అదుపు తప్పి బైకు నుండి కింద పడడంతో ఎండి.రియాజ్ 28కి కుడి చేయితో పాటు కుడికాలు విరిగినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సహాయంతో 108కు పోలీస్ స్టేషన్‌కు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. యువకులు తీవ్ర గాయాలు అయిన విషయం తెలుసుకున్న దామెర గ్రామస్తులు, స్నేహితులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయాలైన యువకులను చూసి తల్లిదండ్రులు కన్నీరుగా మున్నీరుగా విలపించారు.

## కిక్ బాక్సింగ్ పోటీలో స్వర్ణ పతకం సాధించిన విద్యార్థిని అఫ్రిన్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండలంలో ఇంద్రనగర్‌లోని చైతన్య పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని అఫ్రీన్ హైదరాబాదులోని ఎల్‌బీ స్టేడియంలో కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని విద్యార్థిని స్వర్ణ పథకం సాధించిందని, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని కిక్ బాక్సింగ్‌లో పాల్గొని విజయం సాధించినందుకు అధ్యాపకులు మిత్రబృందం కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు

హసన్‌పర్తి, ప్రభాతవార్త ::



అయోధ్య రామ జన్మ భూమి రామ మందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా వర్ధన్న పేట శాసనసభ్యుడు కే.ఆర్. నాగరాజు ప్రజలకు శుభా కాంక్షలు తెలియ జేశారు. సోమ వారం హనుమ కొండ జిల్లా 55వ డివిజన్ భీమారంలో శ్రీఅభయాంజనేయ స్వామి వారి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భోగేశ్వరాలయంలో శ్రీరామచంద్రుని పతాకవిష్కరణ

పోచమ్మ మైదాన్, జనవరి 22, ప్రభాతవార్త



అయోధ్య మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం వరంగల్ నగరం 24వ డివిజన్‌లోని అత్యంత ప్రాచీన ప్రసిద్ది గాంచిన శ్రీ భోగేశ్వరాలయంలో శ్రీరామచంద్రుని పతాకాన్ని రిటైర్డు ఆర్ఎంఓ డాక్టర్ బందెల మోహన్‌రావు ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీరామ భక్తులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల శోభాయాత్ర

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో సీతారాముల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సీతారాముల విగ్రహాలను ఆకర్షణీయమైన అలంకరణతో ముల్కనూర్ శివాలయం దగ్గర నుండి భీమదేవరపల్లి శివాలయం వరకు యువతుల కోలాటంతో యువకుల భజనలతో భక్తిశ్రద్ధలతో జై శ్రీరామ్ అంటూ ఆటపాటలతో శోభా యాత్రను భక్తుల ప్రతి ఇంటి గడప వద్ద భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు. శోభ యాత్ర శివాలయం చేరుకున్నానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ శోభాయాత్రలో సీతారాముల వేషాధారణ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి లక్ష్మయ్య, గన్ను శ్రీనివాస్, సుద్దాల జవహార్, ముల్కనూర్ ఎంపీటీసీ అప్పని పద్మ బిక్షపతి, ఉంసీటీఈ బొల్లంపల్లి రమేష్, దొంగల కొమురయ్య, శనిగరం సదానందం, వంగ సదానందం, ఊస కోయిల కిషన్, అయితే సాయి తేజ, గుడి కందుల రమేష్, ఎదులాపురం శంకర్, తదితర భక్తులు, యువత పాల్గొన్నారు

## వైభవంగా శ్రీసీతారాముల శోభయాత్ర

హస్తన్ పర్తి, ప్రభాతవార్త:

శ్రీ సీతారాముల వారి శోభాయాత్ర అయోధ్య నగరంలో బాలరాముని విగ్రహ ప్రాణ్పతిష్టాపన సందర్భంగా హసన్‌పర్తి 66వ డివిజన్‌లో శ్రీ సీతారాముల వారి విగ్రహాలను శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ఊరేగింపుతో రామ భక్తులు శోభాయాత్ర నిర్వహించి శ్రీ భక్తమార్కాండేయ స్వామి శివాలయం వరకు యాత్ర నిర్వహించి గణపతి పూజ, హోమం, హనుమాన్ చాలీసా పారాయణం చేసి అయోధ్య నగరం నుండి ప్రసారమయ్యే ప్రత్యేక్షప్రసారాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా భక్తులు వీక్షించారు. అనంతరం వమా అన్నదాన వితరణ చేసి తీర్థప్రసాదాలు శ్రీరామ పుణ్యక్షేత్ర ట్రస్ట్ వారి నేతృత్వంలో శివభక్త సేన వారు అందించడం జరిగింది. ఈ వేడుకలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, నగర ప్రముఖులు పిట్టల కుమారస్వామి, శీలం పార్ధసారధి, చకిలం రాజేశ్వరరావు, మారపెల్లి రాంచంద్రా రెడ్డి, పాపిశెట్టి శ్రీధర్, అనుమాన్ల విద్యాసాగర్, గౌరిశెట్టి శ్రీధర్, దీకొండ భిక్షపతి, మెండు రామకోటి, వేదపండిత పురోహితులు, దెహగం రమేష్ శర్మ, వేదాంతం పార్ధసారధి, సంపత్, గురుమూర్తి, భద్రదేవ్ తదితర రామ భక్తులు, నగర ప్రముఖులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.



# జడ్పీచైర్మన్ పాదయాత్రకు బిఆర్ఎస్ నాయకుల స్వాగతం

**చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్రజ్యోతి పాదయాత్ర మండల కేంద్రం చెన్నారావుపేటలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతించారు. తిరుపతిలోని వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు జడ్పీచైర్‌పర్సన్ భూపాలపల్లి నుండి చేపట్టిన పాదయాత్ర మండలంలో ప్రవేశించింది. ఇందుకు ఆ పార్టీ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్‌లు కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, జన్నుతుల రాంరెడ్డి, సాదు నర్సింగరావు, కందగట్ల సాంబయ్య, కుసుమ నరేందర్, మాదాసి కుమారస్వామి తదితరులు స్వాగతించారు. స్థానిక సిద్దేశ్వరాలయంలో జడ్పీచైర్ పర్సన్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో విశ్రాంతి తీసుకున్నారు. వీరివెంట ఆ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

**జడ్పీచైర్మన్‌కు స్వల్ప అస్వస్థతత...**

కాగా మూడు రోజులుగా పాదయాత్ర చేస్తున్న జడ్పీచైర్‌పర్సన్ చెన్నారావుపేటలో స్వల్ప అస్వస్థతకు గురి అయినట్లు పాదరక్షలు లేకుండా నడవడంతో పాటు పాదాలకు బొబ్బలు వచ్చి నడవలేకపోయారు. దీంతో పాదయాత్రకు విశ్రాంతినిచ్చారు. విషయం తెలుసుకున్న ఆమె



భర్త, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నలు అక్కడికి చేరుకొని పరామర్శించారు.

## సిలీండర్‌ల దొంగతనం కేసులో వ్యక్తికి రిమాండ్



**కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 22, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో నాలుగు గ్యాస్ సిలీండర్‌లు చోరికి గురయ్యాయని కస్తూరిభా గాంధీ పాఠశాల ఎస్‌ఓ ఫిర్యాదు చేసింది. ఈమేరకు మహదేవపూర్ ఎస్సై కె.ప్రసాద్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మహదేవపూర్‌కు చెందిన కుర్రి లక్ష్మణ్ అనే వ్యక్తి నాలుగు గ్యాస్ సిలీండర్‌లను దొంగతనం చేసినట్లుగా నిర్ధారించి వెంటనే అట్టి వ్యక్తిని విచారణ చేపట్టినట్లు తెలిపారు. నిందితుని వద్ద నుండి నాలుగు గ్యాస్ సిలిండర్‌లను రికవరీ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు మహదేవపూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

– సీనియర్ ఉద్యానవన సైంటిస్ట్ నెహ్రూజీ



**నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు పొంది రైతులు ఆర్థికంగా ఎదగవచ్చని సీనియర్ ఉద్యానవన సైంటిస్ట్ నెహ్రూజీ పేర్కొన్నారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రం శివారులో డీసీఎం శ్రీరామ్ 2209 రకం తేజ మిర్చి సాగు చేసిన రైతు దుంపేటి రమణాచారి మిర్చి పంట చేల్లో డీసీఎం శ్రీరామ్‌లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించి శ్రీరామ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్వన నిర్వహించి రైతులకు పంట సాగుపై అనేక సూచనలు ఇవ్వడంతో పాటు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సైంటిస్ట్ నెహ్రూజీ మాట్లాడుతూ మిర్చి విత్తనం నాటుకునే ముందు నాణ్యమైన నమ్మకమైన కంపెనిని ఎంచుకొని ఆ విత్తనాలను సాగు చేయాలని అదేవిధంగా అన్నదాతలు తీసుకున్న మిర్చికి సంబంధించిన కంపెనీ రసీదును తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. డీసీఎం శ్రీరామ కంపెనీకి సంబంధించిన తేజ మిర్చి రకం విత్తనం సాగు చేయడం పట్ల ఎక్కువ శాతం వైరస్ నుండి పంటను సురక్షితంగా కాపాడుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయ శాఖ సూచించిన విధంగా రైతులు జాగ్రత్తలు తీసుకుంటే మరింత దిగబడులు పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. డీసీఎం శ్రీరామ్ 2209 కంపెనీ విత్తనం చాలాచోట్ల సాగు చేసిన రైతులు అధిక దిగబడులు పొంఇనట్లు ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కంపెనీ డెవలప్మెంట్ ఇంచార్జి విశాల్జీ, ఆర్ఎంఏ ఆనందరావు, టీబీఎ కిషన్‌రెడ్డి, సిబ్బంది దిలీపురాజు, సంబంధిత కంపెనీ నల్లబెల్లి మండల డిస్ట్రిబ్యూటర్ వెంకటేశ్వరఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ గోనె వీరస్వామితో పాటు పలు గ్రామాల రైతులు సుమారు 250 మంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు



**చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ మేరకు వికసిత్, భారత్, సంకల్పయాత్రలో భాగంగా సోమవారం మండలంలోని అమీనాబాద్, జల్లి గ్రామాల్లో ఈ సదస్సులు ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగే బ్యాంకింగ్, తపాల, వైద్యఆరోగ్య, శిశుసంక్షేమ, వ్యవసాయ యాంత్రీకరణ వంటి శాఖలు అందిస్తున్న పథకాలు వంటి అనేక విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే 15మందికి అయుష్మాన్‌కార్డులు, 9 అబాకార్డులను అందించి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, ఆయా శాఖల అధికారులు, పల్లె దావఖన వైద్యాధికారిని యమున, పుష్పలీల, హెల్త్ అసిస్టెంట్ లింగమూర్తి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏకశిలా నగరంలో ఎస్ఎంఆర్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామ శోభాయాత్ర



**ప్రభాతవార్త-సుబేదారి:**

అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా హనుమకొండ నక్కలగుట్టలోని ఎస్ఎంఆర్ హైస్కూల్లో శ్రీరామ శోభాయాత్రను సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు శ్రీరాముడు సీతాదేవి లక్ష్మణుడు హనుమంతుని వేషధారణలో ఏకశిలా నగర పురవీధులలో శోభాయాత్ర కొనసాగింది. హనుమకొండ నగర కూడళ్లలోవిద్యార్థులు చేసిన రామాయణ ప్రదర్శనలు నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంతో హనుమకొండ నగరంలో ఎస్ఎంఆర్ హైస్కూల్ తనదైన ముద్రను వేసుకొని నగర ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ మీనా ముక్తీశ్వర్, ప్రిన్సిపల్ జయప్రభ, ఉపాధ్యాయులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

## హామీల అమలుపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి

**చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఎంసిపిఐయు, సిపిఎం ఐక్య యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అలాగే ఉన్నాయన్నారు. ముఖ్యంగా రైతుల పంట రుణం, రూపాయలు రెండు లక్షలు తక్షణమే అమలు చేయాలన్నారు. అలాగే



రైతుబరోసా, గ్యాస సిలెండర్ అనేక హామీలతో పాటు మేనిఫేస్టోలో ఉన్న పథకాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సాంబయ్య, అచ్య నాయక్, శ్రీను తదితరులు పాల్గొనారు.

## నేరాలు-దారుణాలు

## మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం



**ఖానాపురం, జనవరి 22, ప్రభాతవార్త**

మహిళా రక్షణ చట్టాలపై రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో వీవో గ్రూపుల నందు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీ అరుణ వీవోఏ హంసరాణి, వీవోఏ నీరజ, కౌన్సిలర్ సునీత, కౌన్సిలర్ నిర్మలాదేవి పాల్గొన్నారు. సఖీ కేంద్రం సేవలను గురించి మహిళా రక్షణ చట్టాలపై నిర్భయ చట్టం గృహహింస నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సఖి కౌన్సిలర్ నిర్మలదేవి మాట్లాడుతూ సమాజంలో మహిళలు, బాలికలు అనేక హింసలకి గురి అవుతున్నారని, వేధింపులు ఎదుర్కొనే మహిళలకు రక్షణ అందించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సఖి కేంద్రాలను తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేశారని అది మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని మహిళా రక్షణ చట్టలపైన, సఖి కేంద్రంలో అందిస్తున్న సేవలపైన, బాల్యవివాహ నిషేధిత చట్టం, గృహహింస నిషేధిత చట్టం, సైబర్ వేధింపులు, వాటికి గల పరిష్కార మార్గాలను కార్యక్రమంలో అవగాహన కల్పించారు. అలాగే మహిళా హెల్ప్‌లైన్ 181,0870-3571832కి కాల్ చేయాలని వెంటనే సహాయం అందుతుందని తెలిపారు. వరంగల్ జిల్లా సఖీ కేంద్రంలో ఎంజీఎం ఎదురుగా ప్రభుత్వ కంటి ఆసుపత్రి శ్రీనివాస కాలనీ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని 24/7 సఖి కేంద్రంలో సేవలను అందించడం రుగుతుందని గ్రూప్ సభ్యులు, పాల్గొన్నారు.

## నర్సరీ కేంద్రాల నిర్వాహణపై దృష్టి పెట్టాలి



**చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త**

గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు నర్సరీ కేంద్రం నిర్వాహణపై దృష్టిపెట్టాలని జడ్పీసీఈవో రాంరెడ్డి అన్నారు. మండలంలోని ఖాదర్‌పేట గ్రామాన్ని సోమవారం సందర్శించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే స్థానిక పల్లె ప్రకృతి వనం వద్ద ఏర్పాటు చేసిన నర్సరీ కేంద్రాన్ని సందర్శించి నిర్వాహణ ఎలా చేస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం నాటికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. ఇందుకు కార్యదర్శులు, నర్సరీల నిర్వాహణ ఆదర్శంగా జరగాలన్నారు. వీరితో పాటే ఇతర అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భారతి, ఎంపివో శ్రీధర్‌రాజు, గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి, ఏపీవో అరుణ, ఉపాధిహామి ఈసీ కిషోర్, పంచాయతీ కార్యదర్శి వీరన్న, రవికుమార్ తదితరులు ఉన్నారు.

# బాలికలకు సమాన అవకాశాలు కల్పించాలి

**-మిషన్ శక్తి ఇంచార్జ్ కో-ఆర్డినేటర్ జి.అనూష -బాలల సంరక్షణాధికారి జి.రాజ కొమురయ్య**

**కాళేశ్వరం(మహదేవపూర్), జనవరి 22, ప్రభాతవార్త**

ఈనెల 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమాధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా మహిళ సాధికారిక కేంద్రం సోమవారం అంబట్‌పల్లిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, పలిమెల కేజీబివిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలలో జిల్లా మహిళా సాధికారత ఇంచార్జ్ కో-ఆర్డినేటర్ అనూష మాట్లాడారు. దేశవ్యాప్తంగా బేటి బచావో బేటి పడావో నినాదంతో జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నామని, బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతపై ప్రజలకు అవగాహనను పెంపొందించి, బాలికలకు చట్టపరమైన హక్కు లను, నాణ్యమైన విద్య, వైద్యం, పోషకాహారాన్ని అందించి వారిని బాల్య వివాహాలు, బలవంతపు వెట్టి చాకిరి వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేఖంగా పోరాడే పటిష్టమైన యంత్రాంగంగా తీర్చిదిద్దడమే కార్యక్రమ ఉద్దేశ్యమని అన్నారు. కొంఒదరు తల్లిదండ్రులు ఇప్పటికీ తమ పిల్లలకు బాల్య వివాహాలు జరుపుతున్నారని, అది ఎంత మాత్రం సరియైనది కాదని, చట్టరీత్యా నేరమని అన్నారు. 18సంవత్సరాలు నిండకుండా బాలికలకు వివాహం చేయరాదని ఈసందర్భంగా బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాలను గూర్చి వివరించారు. సమాజంలో బాలికలకు బాలురతో పాటు సమాన అవకాశాలు అందించి వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తేనే సమాజం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాజకొమురయ్య అన్నారు. బాలిక దినోత్సవం సందర్భంగా అన్ని కస్తూరిబా గాంధీ



విద్యాలయాలలో బాలికలకు వివిధ చట్టాలు, బాలల హక్కులు, వ్యక్తిత్వ వికాసం, బాలికలలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడం కోసం ఈకార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో డిసిపియు కౌన్సిలర్ శైలజ, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ బి.మమత, అకౌంటెంట్ సురేష్, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వెంకటరాజం, కేజీబివి ఇంచార్జ్ ఎస్.క కనకలక్ష్మీ, కేజీబివి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కులస్థులు రాజకీయాల్లో రాణించాలి

**-యాదవుల అభివృద్ధికి నూతన కమిటీలు దోహదపడాలి -యాదవ సంఘం కాటారం డివిజన్ అడ్‌హక్ కమిటీ ఏర్పాటు**

**కాటారం, జనవరి 22, ప్రభాతవార్త**

అఖిల భారత యాదవ మహాసభ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మండల, గ్రామ యాదవ సంఘం రద్దును ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈమేరకు సోమవారం కాటారం డివిజన్ యాదవ సంఘం అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేసినట్లు యాదవ సంఘం నాయకులు ప్రకటనలో పేర్కొన్నారు. నేటి నుండి కాటారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల, మహముత్తారం మండలాల్లో మండల, గ్రామ నూతన యాదవ సంఘం కమిటీలను వేయడం జరుగుతుందని



తెలిపారు. యాదవ సంఘం నాయకులు అలాగే గ్రామాల్లోని యాదవ కుల బంధువులు ఐక్యతగా ఉండి యాదవ సంఘంలో నాయకత్వం వహిస్తూ, యాదవుల అభివృద్ధికి కృషి చేస్తూ, యాదవుల సమస్యలపై పోరాటం చేస్తూ, యాదవులకు అండగా ఉండాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా యాదవులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, నూతన నాయకత్వం వారికి అండగా ఉంటూ రాజకీయంగా చైతన్యులు కావాలని, రానున్న గ్రామ, మండల స్థాయి ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో అడ్‌హక్ కమిటీ నాయకులు గడ్డం కొమురయ్య యాదవ్, అబ్బినవేని ఐలయ్య యాదవ్, గడ్డం మల్లేష్ యాదవ్, గడ్డం చంద్రయ్య యాదవ్, గడవేని దేవేందర్ యాదవ్, మొగిలి రాజుకుమార్ యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, తోట్ల శ్రీశైలం యాదవ్, తోట్ల బాపు యాదవ్‌లు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ఏఎమ్మార్ కార్మికులు

**-చనిపోయిన తోటి కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం**

**మల్హర్‌రావు, జనవరి 22, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో బొగ్గు వెలికితీత పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు మానవత్వం చాటారు. గ్రామానికి చెందిన ఇందారపు రాకేష్(23) అనే యువకుడు, కొన్ని సంవత్సరాల నుండి సంస్థలో పనిచేయడం జరుగుతుంది. అయితే రాకేష్ అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం చనిపోవడం జరిగింది. చనిపోయిన రాకేష్ కుటుంబం చాలా చాలా నిరుపేద కుటుంబమని, ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్నారని తెలుసుకున్న మ్యానేవే ఇంచార్జ్ కేశారపు సురేందర్ ముందుకొచ్చి తమ తోటి కార్మికుని ఆర్థిక పరిస్థితిని కార్మికులకు వివరించాడు. దీనికి స్పందించిన కార్మికులు తమకు తోచిన ఆర్థిక సహాయంతో మొత్తం రూ.2లక్షలు జమచేసి ప్రాజెక్ట్ డిప్యూటీ హెడ్ చంద్రమౌళి, హెచ్ఆర్ డిజిఎం రవికుమార్ చేతుల మీదుగా మృతుని



కుటుంబానికి అందజేశారు. తమతో పాటు పనిచేస్తూ అకాల మరణం పొందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసే కార్మికులు ఆదర్శంగా నిలిచారు.

# సబ్‌స్టేషన్‌పల్లెలో ఘనంగా రాములోరి పూజలు



**కాటారం, జనవరి 22, ప్రభాతవార్త**

అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా కాటారం మండలకేంద్రమైన సబ్‌స్టేషన్‌పల్లిలో గల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాముడి పరిపాలన, సీతారామచంద్ర ఆంజనేయ స్వాముల ఔచిత్యం గురించి భక్తులకు వివరించారు. ఈసందర్భంగా మల్లిఖార్జున స్వామి దేవాలయం కమిటీ సభ్యులు భక్తుల రాక సందర్భంగా సదుపాయాలు ఏర్పాటు చేశారు. కాటారం గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు మాచర్ల శ్రీజ-రాజేందర్‌లతో పాటు కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో పూజలు చేశారు. మాచర్ల బుచ్చక్క మల్లేష్, తోట రవళిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సబ్‌స్టేషన్ పల్లె ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## కొయ్యూరు యాదవ సంఘం నియామకం



**మల్హర్‌రావు, జనవరి 22, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూరు గ్రామంలో అఖిల యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు యాదవ సంఘం నాయకులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షునిగా సిద్ధి శంకర్ యాదవ్, అధ్యక్షునిగా సిద్ధి లింగయ్య యాదవ్, యూత్ అధ్యక్షునిగా బోయిని రమాకాంత్ యాదవ్, మహిళా అధ్యక్షురాలుగా అక్కల రాజేశ్వరిని నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడ్‌హక్ కమిటీ నాయకులు యాదండ్ల రామన్న, బోయిని రాజయ్య, కదారు చిన్నమల్లు యాదవ్, యాదన్న గట్టయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యామన్‌పల్లిలో శ్రీరామునికి ప్రత్యేక పూజలు



**మహముత్తారం, జనవరి 22, ప్రభాతవార్త**

మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో శ్రీరామునికి పూజలను ఘనంగా నిర్వహించారు. అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్టపనలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంపిడిఒ పెద్ది ఆంజనేయులు, యంపిఓ శ్రీనివాసరావు పూజలో పాల్గొని గ్రామస్థులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కల్వపల్ల తిరుపతి, బిజేపి మండల అధ్యక్షుడు సంపత్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోడికే రామోజీ, వట్టెం రమేష్, కారోబర్ శ్రీనివాస్, హనుమాన్ భక్తులు చింతల వెంకటస్వామి, రాజయ్య, జాడి రాములు పాల్గొన్నారు.




# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి

ఎంరెడ్డి హంసరెడ్డి

ప్రభాతవార్త-బాలసముద్రం:

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ తాహసీల్దార్ విజయ్ కుమార్ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.మన రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్(ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరవడం జరిగింది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎంరెడ్డి హంసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని 2 లక్షల రైతు పంట రుణాలను మాఫీ చేయాలని రైతు భరోసా కింద ఎకరాకు 15వేల రైతుల ఖాతాలో జయ చేయాలని రైతుల వరి పంటకు బోనస్‌గా ప్రకటించిన క్వింటాకు 500 తక్షణమే అమలు చేయాలని రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కార్మికులకు 12000 చొప్పున ఇవ్వాలని కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులను ఇచ్చి రైతు భరోసా రైతు బీమా పంట రుణాలు, పంట నష్టపరిహారాలు ఇవ్వాలని అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచాలని ధరణిలోపాలను సవరించి వాస్తవ సాగుదారులను గుర్తించి రికార్డులలో నమోదు చేయాలని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తరుపున తమరిని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య కార్యదర్శి గడ్డం నాగార్జున, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైఖ్య జిల్లాకార్యదర్శి మాస్ సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. ఉస్మాన్, ఎండి అస్రఫ్, రాజక్క, సుధాకర్, రవి, ఇతరులు పాల్గొన్నారు.



# శిక్షణతోనే కాన్ఫిడెన్స్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22

ప్రభాతవార్త :

శిక్షణతో కాన్ఫిడెన్స్ అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అన్నారు. విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రెనింగ్ సంచాలకులు డాక్టర్ ఆర్.మేఘనారావు ఆధ్వర్యంలో ఇంగ్లీష్ విభాగంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న 40రోజుల శిక్షణ ఇంగ్లీష్ లాంగ్వేజ్ కమ్యూనికేషన్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. వినటం ఒక కళ అని, ఉద్యోగార్థులు జీవితంలో ఈ నైపుణ్యంలో పట్టుసాధించాలని, ప్రతీ విద్యార్థి తన విద్యార్థి దశలో ఒక కొత్త లాంగ్వేజ్ నేర్చుకోవాలని, భాషలో మెళకువలు అవసరం అని, మంచి కమ్యునికేషన్‌తో ప్రతీ రంగంలో విజయం సాధ్యమవుతుందని, హ్యూమన్ మైండ్‌ను ఎవరూ దాటలేరన్నారు. సెంటర్‌ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రెనింగ్ సంచాలకులు డాక్టర్ ఆర్.మేఘనారావు మాట్లాడుతూ 40రోజులు జరుగు ఈ శిక్షణ తరగతులకు విద్యార్థులు ఇప్పటికి కూడా వారిపేర్లను నమోదు చేసుకోవచ్చునని, తరగతులు ప్రతీరోజుసాయంత్రం 4.30గంటల నుంచి 6గంటల మధ్య ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్‌లో జరుగుతాయని, శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను ప్రధానం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, యుజీసీ కోఆర్డినేటర్ ఆచార్య ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, విభాగ అధిపతి డాక్టర్ బి.దీపాజ్యోతి, డాక్టర్ పి.నిర్మల, ఆచార్య ఎస్.జ్యోతి, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నవతెలంగాణ దివ్యాంగుల సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరణ



ప్రభాతవార్త- కరీమాబాద్:

నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, వ్యవస్థాపక అధ్యక్షులు అంబటి రాజేందర్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కమిటీ మెప్మా యూఎల్‌బీ కార్యాలయంలో టీపీఆర్‌వో కోల రాజేష్‌గౌడ్, టీఎంసీ కాంజర్ల రమేష్ చేతుల మీదుగా నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కమిటీకి సంబంధించి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యాలెండర్‌లో 2016 దివ్యాంగుల చట్టం గుర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి గై.సతీష్, కోశాధికారి బత్తిని రాజు, మహిళా కార్యదర్శులు, అడ్డూరి వాణి, సంగీ, సునీత, అబ్దుల్ షబ్బీర్, సాయిరాం, కార్యవర్గ సభ్యులు ప్రసాద్, వంశీ, సాయిరాం, శారద తదితరులు పాల్గొన్నారు.

# వడెడ్డపల్లి బండ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని



ప్రభాతవార్త-సుబేదారి:

పట్టణంలోని కాజీపేట 61వ డివిజన్ ఫాతిమానగర్‌లోని వడ్డెపల్లి బండ్‌ను పరిశీలించారు. బండ్ చుట్టుపక్కల తిరిగి పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఉన్న పారిశుద్ధ్య పనులను గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ అధికారులపై అసహనం చేశారు. బండ్ చుట్టూ పరిశుభ్రంగా ఉంచాలని లేకపోతే ఎవరిని ఉపేక్షించేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్, యువజన కాంగ్రెస్ నేషనల్ డెలిగేట్ టి.సాగరిక, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రమాకాంత్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకూష్, నాయిని లక్ష్మారెడ్డి, తౌటం రవీందర్, తిరుపతి, మహ్మద్‌గౌస్‌పాషా, మనోహర్, లింగమూర్తి, అభినవ్, రేవతి, రజిత, అనిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీపై దాడి అప్రజాస్వామికం




ప్రభాతవార్త- సుబేదారి:

ఏఐసిసి, టిపిసిసి ఆదేశానుసారం ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీపై బిజెపి గుండాలు చేసిన దాడిని నిరసిస్తూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జంక్షన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అక్కడ శాంతియుత నిరసన తెలియేస్తూ ర్యాలీగా హన్మకొండ పబ్లిక్ గార్డెన్ గాంధీ విగ్రహం వద్ద చేరుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ భారత్ జోడోన్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో బెంబేలెత్తిపోయిన బిజెపి గుండాలు అస్సాంలోని సోనిత్‌పూర్ జిల్లాలో దాడికి పాల్పడ్డారన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు కాంగ్రెస్ భయపడుతోందని వారు కలలు కంటున్నారని ఆయన అన్నారు. నరేంద్రమోడికి వచ్చే ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రాజాలి, నెక్కొండ కిషన్, వేముల శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మంటపం నిర్మాణం కోసం భూమిపూజ చేసిన రావుపద్మ



ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 54వ డివిజన్ హనుమాన్‌నగర్‌లో గల దాసాంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలోని స్థలంలో నూతనంగా నిర్మించే కళ్యాణ మండపానికి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ ముఖ్య అతిథిగా విచ్చేసి భూమి పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# వన్‌గ్రామ్ గోల్డ్‌షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రభాతవార్త- సుబేదారి:

హన్మకొండ చౌరస్తాలో రవిబుక్ స్టాల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన వన్ గ్రామ్ గోల్డ్ షాపును వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు టి.మనోహర్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డాన్ శ్యామ్, కొండ నాగరాజు, నలుబోల సతీష్, సంసాని వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీటైం షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త- సుబేదారి:



హన్మకొండ సుబేదారిలో నూతనంగా ప్రారంభించిన టీటైం షాపును వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు పి.రవి, కిరణ్, నాగపూరి దయాకర్, వందు తదితరులు పాల్గొన్నారు. దీంతో పాటు బాలసముద్రంలో ఫ్రూ టీషాప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

# డిఎల్‌పీఓ, సర్పంచ్‌లపై చర్యలు తీసుకోవాలి

## ఎండోమెంట్ పరిధిలో గట్టమ్మ జాతర నిర్వహించాలి

## ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్



**ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :** ఆదివాసుల హక్కులను భంగం చేస్తున్న ములుగు డీఎల్‌పీఓ స్వరూపా రాణి, జాకారం సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ పూజారులు గా మా తాతల తరం నాటి నుండి నేటి వరకు 70 సంవత్సరాలుగా గట్టమ్మ దేవాలయం ప్రతీకగా జీవన విధానాన్ని కొనసాగిస్తున్నామని, ఆరాధ్య దైవమైన సమ్మక్క సారలమ్మ అడబిడ్డగా లక్ష్మీ దేవర, గట్టమ్మ దేవాలయ ప్రతీకగా జీవన విధానాన్ని కొన సాగిస్తున్నామని తెలి పారు. శ్రీ గట్టమ్మ జాతర సమయంలో జాకారం గ్రామ పంచాయతీ సర్పంచ్ మరికొంత మంది స్వార్థం కోసం జాతర సమయంలో ఆదివాసీ నాయకపోడ్ గట్టమ్మ [illegible] ఇబ్బందులకు గురిచేస్తున్నారని సురేందర్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 30 (1987) ప్రకారం దేవాదాయ ధర్మదాయ శాఖకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నప్పుడు 2014 సంవత్సరంలో దేవాలయ శాఖకు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. అధికారులకు తెలియకుండా జాకారం సర్పంచ్ రమేష్, డిఎల్‌పీఓ సుధారాణి ఇద్దరు కలిసి టెండర్లు ప్రక్రియ నిర్వహిస్తున్నారని అన్నారు. సర్పంచ్ కాలపరిమితి ఫిబ్రవరి మొదటి వారంలో ముగిసి వేస్తున్న సందర్భంగా ఆగమేఘాలతో టెండర్ల ప్రక్రియను పిలుస్తున్న జాకారం సర్పంచ్ దాసరి రమేష్ పై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆదివాసీ పూజారులకు తెలియకుండా గట్టమ్మ వద్ద టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తే షాపులను అడ్డుకుంటామని ఆయన కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేరొన్నారు. గట్టమ్మ ఎదురు పిల్ల పండుగ తర్వాత ఫిబ్రవరి 14న సాయంత్రం 7 గంటల ప్రాంతాన షాపులు గట్టమ్మ వద్ద పెట్టుకోవాలని తరువాత తిరుగువారం అనగా ఫిబ్రవరి 28 వరకు మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టెండర్లు వేస్తున్న షాపులపై, వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, అరిగెల సమ్మయ్య, ఆకుల మొగిలి, కొత్త రమేష్, అరిగెల రవి, చిర్ర మేహేందర్, అరిగెల పూర్ణచందర్, చిర్ర ముత్తేష్ పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పల్లెలో అన్నదానం

## ఎస్సైని సన్మానించిన గ్రామస్థులు



**వెంకటాపూర్, జనవరి 22, ప్రభాతవార్త :** అయోధ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో గ్రామస్థులు సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజుల నిర్వహించారు. గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరై అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు కొలనుపాక శివుడు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి ఎస్సై చల్ల రాజు ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎస్సైని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బేతి సతీష్, బైకాని చిన్న రాజయ్య, బండి శ్రీను, పులి కోటయ్య, మెంతుల వంశీ, కుమార్, సంతోష్, రంజిత్, నరేష్, బన్నీ, రమేష్, సంపత్, శివుడు, అచ్యుత్, తిరుపతి, రాజు, రవి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రాములోరి శోభాయాత్ర







## రామనామ స్మరణతో మారుమ్రోగిన ఊరు, వాడ

**ఏటూర్‌నాగారం, జనవరి 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రాములోరి శోభా యాత్ర అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. 500 ఏళ్ల అయోధ్య భవ్య రామమందిర కల సాకారం అయిన వేల అయోధ్యలో కొలువు దీరిని బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సంబరాల్లో భాగంగా మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు, హనుమాన్ గుడి నుండి రామ భక్తులు కోలాహకలంగా మహిళల కోలాటాల నడుమ, చిన్నారుల నృత్య ప్రదర్శనల నడుమ, అత్యవంత ఉత్సవ బరితంగా శ్రీ సీతారామచంద్రస్వామి శోభా యాత్ర పురవీధులగుండా ఆధ్యంతం కన్నుల పండుగా ఓ డ వాడలోని హనుమానన గుడి వరకు శోభాయాత్ర కొనసాగింది. ఈ శోభా యాత్రలో చిన్నారులు శ్రీరాము, సీతాదేవి, లక్ష్మణుడు, హనుమాన్‌ల వేషదారుణలతో పలువురిని ఆకర్షించారు. బస్టాండ్ వద్ద జరిగిన కార్యమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు చిరుతల రామయణం భక్త బృంధం ఆధ్వర్యంలో రామ భక్తుల భజన కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. అనంతరం బొడ్రాయి వద్ద మహిళలు 500 ఏళ్ల రామ మందిర కల సాకారం అయిన సందర్భంగా 500 దీపాలు వెలిగించి రామ భక్తిని చాటుకున్నారు. స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆలయంలో ఉదయం నుండి అర్చకులు నాగేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు , రామ జపాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త జనం ఆలయానికి పోటెత్తారు. శ్రీరామ నామ స్మరణలో ఊరు వాడ మారుమ్రోగింది. ఈ శోబా యాత్రలో సాయిబాబా ఆలయ కమిటీ మాజి చైర్మన్ జాస్తి శ్రీకాంత్, అర్చకులు సూర్య నారాయణ శర్మ, రాధాకృష్ణ శర్మ, సుదర్శన స్వామి, కత్తెర శ్రీను, పిట్టల శ్రీను, దీనబాంధవ స్వామి, బచ్చు సత్యనారాయణ, యలగందుల మాధవ్, చిన్న ముత్తయ్య, శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ తాడూరి రఘు, రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్ గౌడ్, అలవాల శ్రీనివాస్, పోగుల లక్ష్మీనారాయణ, అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ బొల్లాని గౌరి శంకర్, పర్వతాల లాలయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ములుగు వార్త

## కేశవాపూర్ టూ రామప్ప రోడ్డు పనులు పూర్తిచేయరా ?




**ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ నుండి రామప్ప దేవాలయానికి వెళ్లే రహదారి పనులు మొదలు పెట్టకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్డు పనులకు గాను ప్రభుత్వం రూ. 2 కోట్ల 30 లక్షలు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ టెండరు దక్కించుకొని పనులు మొదలు పెట్టలేదు. నిధులు మంజూరై, టెండరు పూర్తయి సుమారు ఏడాది కాలం కావస్తున్న పనులు ముందుకు పోవడం లేదు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే నర్సాపూర్, కేశవాపూర్, చాతరాజు పల్లె, సింగరకుంట పల్లె, పాపయ్య పల్లె తదితర గ్రామాల నుండి వెంకటాపూర్ మండలానికి వివిధ పనులపై వచ్చే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుంది. అలాగే రామప్ప దేవాలయానికి వచ్చే వారికి రామప్ప చెరువు ఆయకట్టు పరిధిలో ఉన్న రైతులు నిత్యం పొలం పనులకు వెళ్తారు. వారికి కూడా ఈ రోడ్డు సౌకర్యంగా ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎస్ఎంసీ ఎన్నికలు సజావుగా జరుపాలి

### క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి



**ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 29 న నిర్వహించే స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలు సజావుగా జరిగేలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ మాడల్ స్కూల్ లో ఎస్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ మరియు తల్లిదండ్రుల లిస్టులను ప్రదర్శించిన బోర్డులను ఆయన సోమవారం పరిశీలించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నిబంధనల ప్రకారం ఎస్ఎంసీ కమిటీ ఎన్నికలు జరుపాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కుమార్, రవి కుమార్ తదితరులు ఉన్నారు.

## కేజీబివీ, మాడల్ స్కూల్స్‌ను తనిఖీ

### విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

### క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి



**వెంకటాపూర్, జనవరి 22. ప్రభాతవార్త :** మండలంలోని జవహర్ నగర్ కేజీబీవీ జవహర్ నగర్, మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాల జవహర్ నవోదయ విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఉపాధ్యాయినిలతో సమావేశం నిర్వహించి, విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చూడాలని, తల్లి దండ్రులకు ఫోన్ చేసి విద్యార్థులను పాఠశాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల జవాబు పత్రాలను పరిశీలించి వెనుకబడిన విద్యార్థుల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన తెలిపారు. అనంతరం స్టోర్ రూంను , స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. వంటకు నాణ్యమైన వస్తువులను వాడాలని, వంట సరుకులను శుభ్రమైన స్థలంలో భద్రపరచాలని సూచించారు.

# ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం

**నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల ఆర్యవైశ్యసంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని పూర్వపు అధ్యక్షుడు పురం భద్రీనాద్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆర్యవైశ్యమహాసభ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్‌గుప్తా హాజరై మాట్లాడుతూ వైశ్యులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని వీటితో పాటు ప్రజాసేవలో సమాజంలో ముందున్న ఏకైక వ్యక్తులు ఆర్యవైశ్యులే అని ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న మండల అధ్యక్షుడు నీల వెంకటేశ్వర్లు, కార్యదర్శి గంగిశెట్టి నాగభూషణ్, కోశాధికారి మురికి మనోహర్‌తో పాటు పట్టణ సంఘం అధ్యక్షుడు మురికి రవీందర్, వాసవి యువజన సంఘం మండల అధ్యక్షుడు రామిని సంతోష్, మహిళా సంఘం అధ్యక్షురాలు గందె శ్రీలత, ప్రచార కార్యదర్శి రామిని నాగరాజులచే జిల్లా కమిటీ బాధ్యులు గంగిశెట్టి జీవన్‌రావు, సీనియర్ న్యాయవాది నీల శ్రీధర్‌రావులు ప్రమాణ స్వీకరారం చేయించారు. అనంతరం కమిటీ అనుబంధ సంఘాలను నూతన అధ్యక్షుడుప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీని జిల్లా బాధ్యులు, పూర్వపు కమిటీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్,



చంద్రశేఖర్, తాటిపల్లి రవీందర్, పురం సతీష్, పూర్ణచందర్, శివప్రసాద్, అక్షయ్, అనుదీప్, కిరణ్‌కుమార్, నూతన అధ్యక్షులు కుటుంబ సభ్యులు, మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దునూరు రామాంజనేయస్వామి ఆలయంలో పూజలు

**దుగ్గొండి, జనవరి 22, ప్రభాతవార్త**

మండలంలోని ముద్దునూరు గ్రామంలో అయోధ్యలో శ్రీరామమందిరంలో బాలరాముడి విగ్రహం ప్రాణప్రతిష్టాపన సందర్భంగా శ్రీశివాంజనేయస్వామి దేవాలయంలో భక్తులు హోమం, పాలాభిషేకం, జలాభిషేకం నిర్వహించారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి దేవాలయ కమిటీ చైర్మన్ కొంగర కర్ణాకర్, వైస్ చైర్మన్ కందికొండ ఐలయ్య రావుల రాజు, ప్రధాన కార్యదర్శి వావిళ్ల సుమన్, కమిటీ సభ్యులు బత్తిని అనిల్, వేములపల్లి వేణు, సాంబయ్య, వావిళ్ల మనోజ్‌కుమార్, కురిమిళ్ల



బాషా తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని తిమ్మంపేట లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అయోధ్యలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా లక్ష్మీనర్సింహస్వామి వైభవంగా పూజలు చేసి మహాన్నదాన కార్యక్రమం అనంతరం హోమాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి రాము, భాస్కర్, రఘుపతిరెడ్డి, గిన్నె నర్సింహస్వామి, శ్రీరాముల ప్రశాంత్, చంద్రమోహన్‌రెడ్డి సదయ్య భక్తులు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రంలో శ్రీసీతా రామాంజనేయ భక్తభజన మండలి ఆధ్వర్యంలో అంజనేయస్వామి ఆలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కక్కెర్ల బాబు, పోజులు సాంబాచారి, ముప్పారపు రమేష్, జక్కుల రాజమౌళి, పోలోజు శ్రీహరి, పోలోజు బ్రహ్మచారి, పోలోజు లింగమూర్తి, యాదగిరి నాగరాజు, పోలోజు వీరాచారి, బాసాని రవికుమార్, దేవుళ్లపల్లి సదానందం, భక్తులు పాల్గొన్నారు.

# రాముని భక్తితోనే పాదయాత్ర

**నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త**

శ్రీరామునిపై ఉన్న భక్తితోనే తాను 9 జిల్లాల్లో పాదయాత్ర చేస్తూ హనుమాన్ దేవాలయాల్లో శ్రీరామ హోమం నిర్వహిస్తున్నట్లు రాముని భక్తుడైన గాదెపాక రాములు తెలిపారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహం ప్రతిష్టాపన పురస్కరించుకొని సోమవారం ఆయన పట్టణంలోని అయ్యప్పదేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టిన నేను చిన్నతనంలో కమ్యూనిస్టు భావాలు



కలిగి ఉండేవాన్నని అన్నారు. కొంతకాలం తర్వాత ఆధ్యాత్మిక చింతనతో రామభక్తునిగా మారానని తెలిపారు. దుగ్గొండి మండలం ముద్దునూరు గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో పూజారిగా ఉంటున్నానన్నారు. అఖిల భారత హనుమాన్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నల్లబెల్లి నుంచి పాదయాత్ర నిర్వహించానని ప్రస్తుతం నర్సంపేట నుండి ములుగు భూపాలపల్లి వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2021 ఆగస్టు 13 నుంచి పంచమి శుక్రవారం రోజును పురస్కరించుకొని ప్రతి హనుమాన్ టెంపుల్‌లో శ్రీరామ హోమం నిర్వహిస్తున్నామని ఇప్పటి వరకు 9 జిల్లాలు తిరిగి 534 హోమాలు నిర్వహించామని జూన్ 1 వరకు మిగత 476 హోమాలు చేసి వెయ్యి హోమాలు పూర్తి చేస్తానన్నారు. ఇంతకాలం రాముడు లేదని ఇప్పటి నుంచి దేశం మొత్తంలో రాముడు ఉన్నాడని ఆయన ఆశీర్వాదంతో దేశం మనుగడ ముందుకు పోతుందన్నారు. ప్రతి ఒక్కరు రాముని తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించాలని కోరారు. ౖ

## కేజిబివి ఎస్‌వోలపై చర్యలు చేపట్టాలి

### ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రవి తేజ

**ఏటూరునాగారం ప్రభాతవార్త జనవరి 22 :**

కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఏటూర్‌నాగారం మరియు చల్వాయి ఎస్‌వోలపై చర్యలు చేపట్టాలని భారత విద్యార్థి పెడరేషన్ ఏటూర్‌నాగారం డివిజన్ కార్యదర్శి జాగటి రవి తేజ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఇళ్లకు వెళ్లిన విద్యార్థులు ఆలస్యంగా పాఠశాలలకు వచ్చిన విద్యార్థుల నుండి ఫైన్ పేరుతో డబ్బులు వసూళ్ల చేస్తూ భయాందోలనకు గురి చేస్తున్నారనిన ఆయన మండి పడ్డారు. విద్యార్థులు ఆలస్య రుసుము కడితేనే చదువుకుంటారని లేదంటే లేదని వారి తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తూ పేద , మధ్య తరగతి విద్యార్థులను చదువుకోలేని స్థితికి తీసుకువస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదని ఆయన విలేకరులకు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాలు,గణేష్, సింహాద్రి, బైరేష్, స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం గౌడ సొసైటీలను అభివృద్ధి చేయాలి



**దుగ్గొండి, జనవరి 22, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం గౌడ సొసైటీలను గుర్తించి అభివృద్ధి చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో సోమవారం మోకు దెబ్బ నూతన సంవత్సర క్యాలెండర్‌న ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పాడి, వ్యవసాయ, మత్స్య సంఘాలతో పాటుగా గౌడ సొసైటీలను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు. హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొడిశాల సదానందంగౌడ్, మందపల్లి గౌడ సంఘం అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లుగౌడ్, రంగు వెంకటేశ్వర్లు, గోపగాని వెంకట్‌గౌడ్, నాగపూరి మధు, సర్పంచ్ మహేందర్, రంగు మొగిళి, నవీన్, శివ, రంగు నర్సయ్య, కిరణ్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## గ్రామ గ్రామాన శ్రీరాముడి వేడుకలు



**చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త**

బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు గ్రామ గ్రామాన కన్నుల పండుగగా కొనసాగాయి. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో ఇప్పటికే అన్ని గ్రామాల్లో ముందస్తుగా దేవుడి అక్షింతలను ఇంటింటికి పంపిణి చేశారు. దీంతో పాటే గ్రామాల్లో ఆలయాలు ఇందుకు సుందరంగా ముస్తాబయ్యాయి. ఉదయం నుండే భక్తులు తరళివచ్చారు. మధ్యాహ్నం విగ్రహ ప్రాణప్రతిష్ట అనంతరం భక్తులు శ్రీరాముడికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఎక్కడ చూసిన జై శ్రీరామ్ అంటూ నినాదాలు ఇస్తూ భక్తి పారవశ్యంతో తులతూగారు. కాగా చెన్నారావుపేటలోని సీతారామాంజనేయస్వామి ఆలయం వద్ద యువనాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో మహాన్నదానం నిర్వహించారు. అలాగే బూషబోయిన రాజేష్ స్వామివారికి పల్లకిని బహూకరించగా కాంగ్రెస్ మండల నాయకుడు బొంత శ్రీనివాస్ డీజేను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, హంస విజయరామరాజు, రవిచైతన్యరెడ్డి, కుసుమ నరేందర్, సంకటి చంద్రమౌళి, మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి గట్ల రాంబాబు, తోట రాము, ముత్యం చేరాలు, దొంతి సుమన్, కంకల రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు స్వాగతం పలికిన ఇనుకొండ వెంకట్ రెడ్డి



**మహాముత్తారం, జనవరి 22, ప్రభాతవార్త**

విదేశీ పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని స్వదేశానికి వచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి సోమవారం శాలువా కప్పి, పూల బోకేను అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో వారితో పాటు నాయకులు సుదాటి సుగుణాకర్ రావు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ఏర్పాటుకు సహకరించిన వ్యక్తికి సన్మానం

**మహాముత్తారం, జనవరి 22, ప్రభాతవార్త**



మండలంలోని ప్రేమ్‌నగర్ గ్రామంలో గత 30సంవత్సరాల క్రితం గ్రామంలో ప్లానింగ్ ఇచ్చి గ్రామ ఏర్పాటుకు సహకరించిన ప్రేమానందంను ప్రేమ్‌నగర్ సర్పంచ్ రమ్య వంశీ, గ్రామ పెద్దలు సన్మానం చేశారు.

# ఉర్సు దర్గా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖమంత్రి కొండా సురేఖ**

**హజ్రత్ మాషుక్ రబ్బాని దర్గాను సందర్శించిన మంత్రి**



**పోచమ్మ మైదాన్, జనవరి 22, ప్రభాతవార్త**

హజ్రత్ మాషుక్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు విస్తృత ఏర్పాటు చేయాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వచ్చేనెల 2, 3, 4 తేదీల్లో ఉర్సులోని హజ్రత్ మాషుక్ రబ్బాని 462వ దర్గా ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆ ఉత్సవాలకు తగు ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు తగు సూచనలు చేశారు. సోమవారం ఉర్సు దర్గాను క్షేత్రస్థాయిలో సందర్శించిన మంత్రి సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మసీదు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడడంతో పాటు మరుగుదొడ్ల ఏర్పాటు, శానిటేషన్ నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు, వైద్య ఆరోగ్య శాఖ వారు ఉత్సవాలు జరిగే 3 రోజుల పాటు వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని దర్గాను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించాలన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని అన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని ఈ దర్గాకు తీసుకు రానున్నట్టు తెలిపారు. అన్ని ఏర్పాట్లు ఫిబ్రవరి 2 తేదీలోగా పూర్తి కావాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిసి బారీ, ఏసిపి బోనాల కిషన్, దర్గా పీఠాధిపతులు నవీద్ బాబాబ, ఉబేద్ బాబా, మగ్దూమ్ మోహియోద్దిన్, బల్దియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ కు బడ్జెట్‌లో నిధులు పెంచాలి



**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో కాకతీయ విశ్వవిద్యాలయానికి నిధులుపెంచే విధంగా కృషి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు వినతిపత్రం అందచేశారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని కలిసి 2024-25వార్షిక బడ్జెట్‌లో కేయూకి రూ.150కోట్ల రూపాయల నిధులు కేటాయించే విధంగా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ప్రభుత్వం కేయూ కు తక్కువగా నిధులు కేటాయించడం వలన విశ్వవిద్యాలయం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేయూ కు రాబోయే బడ్జెట్‌లో నిధులు పెంచడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ రమేష్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్త్‌క్లాస్ ఎంప్లాయ్ యూనియన్ అధ్యక్షుడిగా భూక్యరాజు



**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22 ప్రభాతవార్త :**

ఎంప్లాయ్ యూనియన్ ఎలక్షన్‌లో భాగంగా యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, యూనివర్శిటీ పీజీ కాలేజీ, యూనివర్శిటీ లా కాలేజీ, యూనివర్శిటి ఉమెన్స్ పీజీ కాలేజీలకు యూనియన్ ప్రెసిడెంట్‌గా భూక్య రాజు, జనరల్ సెక్రటరీగా పి.సుశీల్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎ.కార్తిక్, జాయింట్ సెక్రటరీ ఆర్గనైజేషన్‌గా ఎండి.నిజాముద్దీన్, జాయింట్ సెక్రటరీ రిక్రియేషన్‌గా ఎస్.ఐలయ్య, ట్రెజరర్‌గా ఈ.రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కేయూ వీఈ ఆచార్య టి.రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. కేయూ వీసీ ఎన్నికైన సంఘం బాధ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తమను ఎన్నుకున్నందుకు గాను మాజీ ప్రెసిడెంట్ నర్మెట ఐలయ్యకు కృతజ్ఞతలు తెలియచేస్తూ తనకు మద్దతు తెలిపిన శ్రేయోభిలాషులు, కేయూ క్యాంపస్ ఉద్యోగ మిత్రులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## కన్నుల పండుగగా శ్రీరామచంద్రుని శోభాయాత్ర

**పోచమ్మ మైదాన్, జనవరి 22, ప్రభాతవార్త**



ఓరుగల్లు చరిత్రకు నిలయమైన గోవిందాద్రి కొండ నుంచి సోమవారం సాయంత్రం అయోధ్యలో శ్రీరామ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా శ్రీ గోవింద రాజస్వామి ప్రధాన అర్చకులు వరియోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్ర అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీ గోవిందరాజస్వామి అనువంశిక అర్చకులు వరియోగుల లక్ష్మణ్‌స్వామి, పవన్‌కుమార్ స్వామి, క్రాంతి కుమార్ స్వామిలతో పాటుపెళ్లి సంజీవరావు, బండా శ్రీనివాస్, రాపాక ఉపేందర్‌లతో పాటు భక్తులు వనం శశిధర్, తోట నర్రా శశిధర్, శశికాంత్, చాగంటి దిలీప్, శివలతో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు. ఈ శోభాయాత్ర గోవిందరాజుల గుట్ట నుంచి ప్రారంభమై స్టేషన్ రోడ్డు మీదుగా హెడ్ పోస్టాపీసు, ఆకారపు వీధి చౌరస్తా మీదుగా గిర్మాజీపేట మీదుగా శ్రీ గోవిందరాజ స్వామి ఉత్సవ మూర్తుల ఆలయానికి చేరుకుంది. భక్తులందరికీ ప్రధానర్చకులు శ్రీనివాస స్వామి ప్రసాద వితరణ చేశారు.

## ట్రాన్స్ జెండర్‌లకు గౌరవ గుర్తింపునకు చర్యలు

**ట్రాన్స్ జెండర్స్ సమస్యలు పరిష్కరించాలి**

**వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య**

**పోచమ్మ మైదాన్, జనవరి 22, ప్రభాతవార్త**

ట్రాన్స్ జెండర్‌లకు సమాజంలో గుర్తింపు గౌరవం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. ట్రాన్స్‌జెండర్స్ వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో మంత్రివర్యులకు దరఖాస్తు సమర్పించిన దృష్ట్యా ట్రాన్స్ జెండర్ సమస్యలపై ప్రభుత్వ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లు కమ్యూనిటీ గుర్తింపు పొందే విధంగా చూస్తున్నామని, పునరావాసం కల్పించేందుకు అదేవిధంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లకఉ ఐడి కార్డులు, ఆధార్‌కార్డులో మార్పులు, రేషన్ కార్డుల మంజూరుపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా పాలనలో ట్రాన్స్ జెండర్లు ప్రభుత్వ పథకాలపై అందించిన దరఖాస్తులను క్షణ్ణంగా పరిశీలించాలని తొందరపాటులో దరఖాస్తులను రిజెక్ట్ చేయవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, జడ్పి సిఇఓ రామ్‌రెడ్డి, డిఆర్‌డిఓ పిడి సంపత్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**టేకుమట్ల, జనవరి 22, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో మాజీ ఎస్సారెస్పీ చైర్మన్ ఆకుల రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం ఆధ్వర్యంలో సోమవారం వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడమైనది. అనంతరం వారు మాట్లాడుతూ వార్త ప్రతిక వేలుబడి 26 సంవత్సరాల గడిచిపోయింది. వార్త పత్రిక నీతికి, నిజాయితీకి కట్టుబడి ప్రజాపక్షం వహిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలపై పోరాడుతూ. ఎలాంటి సమాచారాన్ని అయినా మనకు అందిస్తుంది. సరియైన వార్తలు రాస్తూ అన్యాయాన్ని, అక్రమాలను వెలుగులోకి తీసుకోచ్చేది. వార్త పత్రిక అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై ఇంతియాజ్, కానిస్టేబుల్ చంద్రశేఖర్, హోంగార్డ్ ముత్యాల మొగిలి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేణిగుంట్ల సంపత్ మాదిగ, కాంగ్రెస్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శిలు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మం.ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, పొన్నం సాంబయ్య, కోశాధికారి శాస్త్రాల కిరణ్, కళాకారుల సంఘం జిల్లా అద య్యక్షులు పోల్సాని దేవేందర్‌రావు, బీసి సెల్ మండల అద్యక్షులు తోడేటి కుమార్, మాజీ సర్పంచ్ గోపగాని మొండయ్య బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాడుగుల వీరయ్య, బండ రాఘోత్తం, ఆరెపల్లి తిరుపతి మండల నాయకులు గోనె శ్రీనివాస్, దేగర మల్లేష్, నారాయణరావు, కొండేటి పోశాలు. సతీష్ రావు, కండల నరేష్, అనవేణి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు సేవలు వర్ణనాతీతం

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

**మరిపెడ,జనవరి22,ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలోని ఉపాద్యాయులకు పిఆర్‌టియు సంఘం చేస్తున్న సేవలు వర్ణనాతీతమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటికేంద్రంలోని సీతా రాంపురం పాఠశాలలో పిఆర్‌టియు క్యాలెండర్, డైరిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్‌టియు సంఘం ఉపాద్యా యుల అందరికి సమన్యాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషిచేస్తున్న ఏకైక సంఘం పిఆర్‌టియు సంఘం అని గుర్తుచేశారు. ఐక్య పోరాటాలతోనే హక్కులు సాదించు కోవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామ చంద్రు, బి.రామ్మోహన్, ఉపాద్యాయబృందం పాల్గొన్నారు.

## ఇంటింటా అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

**నడికూడ,ప్రభాతవార్త:**



అయోధ్య రామమందిర అక్షింతలు నడికూడ మండల కేంద్రంలోని ఇంటింటికీ సోమవారం పంపిణీ చేశారు. అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలు గ్రామంలో హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో ఊరేంగింపుగా తిరిగి ప్రతీ ఇంటికీ అక్షింతలు పంపిణీ చేశారు. గ్రామస్తులు కూడా హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అయోధ్యలో రామడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మండంలోని గ్రామాలలో ఇంటింటా దీపాలు వెలిగించి అక్షింతలు దేవుని వద్ద ఉంచి కుటుంబ సభ్యులపై చల్లుకున్నారు.

# వడ్డెపల్లి స్మశానవాటికను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త-సుబేదారి:

హన్మకొండ వడ్డెపల్లిలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఈసందర్భంగా వడ్డెపల్లిలో తిష్టవేసిన సమస్యలపై ఆరా తీసారు. 15 సంవత్సరాల నుండి ఎక్కడి సమస్యలు అక్కడే అన్న విధంగా వడ్డెపల్లి గ్రామం ఉందని అక్కడి నుండే ఎన్నికైన స్థానికంగా ఉన్న శాసన సభ్యుడు వినయ్‌భాస్కర్ అభివృద్ధిని విస్మరించాడని నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ముఖ్యంగా మొన్నటి వర్షాలకు కొట్టుకు వచ్చిన డేక్కాకు వడ్డెపెల్లి గోపాల్‌పూర్ చెరువు బంధం చెరువులో వతాకు పోవడం వలన మత్స్య కారులు చాలా



ఇబ్బందులు పడుతున్నారని వారు ఎమ్మెల్యేకి వినతిపత్రం అందించారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి చెరువులో పోతుకుపోయిన డేక్కకు తొలగించాలని ఆదేవాలు జారీ చేవారు. వడ్డెపల్లి వాసులకు జనరల్ స్మశాన వాటిక లేక ప్రజలు పడుతున్న అవస్థలు చూసి వడ్డెపల్లి చెరువు మత్తడికి దగ్గరలోనే స్మశాన వాటిక స్థల పరిశీలన చేయాలని అధికారులను కోరారు. అతి త్వరలో స్మశాన వాటిక నిధులు సాంక్షన్ చేసి నిర్మాణ పనులు చేపడు తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏ.నాగరాజు, ఎనుకోటి వున్నం, డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి సుధాకర్, తాళ్లపల్లి మేరి, మేరుగు శివ, తాళ్లపల్లి రవీందర్, లలితక్క, కే.సురేందర్, ఎం. బిక్షపతి, కే.కిషోర్, వడ్డెపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ దేవర పట్నాలు

**-శివసత్తులతో ఊగిపోయిన ఆలయ ప్రాంగణం**

**-చీరెసారే బోనంతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

కాళేశ్వరం, జనవరి 22, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామ ంలో ఆదివాసీ నాయకపోడ్‌లు రెండు రోజులుగా నిర్వ హిస్తున్న శ్రీ లక్ష్మీదేవి పట్నాలు చివరి రోజైన సోమవారం ఆదివాసీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాదికోసారి జనవరి మాసంలో జరిగే శ్రీ లక్ష్మీదేవర కృష్ణ స్వామి పట్నాల కార్య క్రమాన్ని వీక్షించడానికి భక్తులు గ్రామ స్థులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

**-మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

నాయకపోడ్ కులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీ లక్ష్మీ దేవర తల్లికి ముందుగా కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత-మోహన్ రెడ్డి చీర సారేతో పాటు ముడుపులు సమర్పించారు. వాడవాడల



నుండి భక్తులు చీర సారేలతో పాటు బోనంతో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శివ సత్తుల ఆటపాటలను శిక్షించారు. ఈకార్య క్రమాన్ని ఉద్దేశిం,ఇ లక్ష్మీదేవర ప్రధాన పూజారి ఇనుముల వెంకటేష్ మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభు త్వంలో దీపదూప నైవేద్యం పథకం కొరకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఆదివాసీ సాంప్ర దాయాల పట్ల కొంచెం కూడా కనికరం చూప లేదని వాపోయారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సుమారు అరవైకి పైగా లక్ష్మీదేవరలు కలిగి ఉన్నామని వాటికి కనీసం రంగులేని పరిస ్థితిలో ఉన్నాయని, ప్రతి లక్ష్మీ దేవర విగ్రహానికి రంగు అలాగే ఆసర పథకం వర్తింప జేయా లని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు, గ్రామస్థులకు దూది వెన్నెల సంతోష్ గౌడ్ఆ ధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనీయర్ నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, గండెసిరి సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మెంగాని అశోక్, గండెసిరి మధుసూదన్, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామగుండం రాజేంద్రప్రసాద్, ఆలయ ధర్మకర్త అడప సమ్మయ్య, గ్రామశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, వార్డుమెంబర్ మంగాయి లక్ష్మి, కులపెద్ద మనిషి ఇనుముల బాపు, ఇను ముల కిష్టయ్య, కండెల లచ్చులు, పోలం లస్మయ్య, ఇనుముల రాకేష్, ఇండ్ల సారయ్య, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# అతన్ని స్వతంత్రంగా కలిస్తేనే ఇండ్లస్థలంలో పేరుంటుంది

**-డిపిఆర్‌వోపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**-ఆరోపించిన జర్నలిస్ట్ చక్రధర్**

మహబూబాబాద్,జనవరి22,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిని స్వతంత్రంగా కలిసి మాట్లాడితేనే ప్రభుత్వం జర్నలిస్టులకు ప్రక టించిన ఇండ్లస్థలంలో నిపేరు ఉంటుందని అన్నారని ప్రముఖ దినపత్రిక విలేఖరి జంపాల చక్రధర్ ఆరోపించారు. ఈ సందర్భంగా సోమ వారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో జిల్లా అధనపు కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గత 20 సంవత్సరాల నుండి వివిధ పత్రికల్లో విలేఖరిగా పనిచేస్తూ వచ్చానని నాకు అక్రిడిటేషన్ కార్డు కూడా ఉందన్నారు. ప్రస్తుతం వార్త దిన పత్రికలో విలేఖరిగా చేస్తున్నానని నాకు చట్ట బద్ధంగా ఇండ్లస్థలం రావాలని డిపిఆర్‌వోను కోరానన్నారు. ఇటీవల ప్రకటించిన లిస్ట్‌లో తనకు ఇష్టమైన వారికి, పత్రికారంగంలో అక్రిడిటేషన్ కార్డులు లేని వారి పేర్లను కూడా అందులో చేర్చా డని విమర్శించారు. ఇదేంటని ప్రశ్నిస్తే తనను స్వతంత్రంగా కలిసి మాట్లాడితే నీ పెరు కూడా లిస్టులో ఉంటుందని అన్నాడని ఇట్టి విషయంపై పూర్తి విచారణ చేపట్టి అతనిపై చట్టపరమైన



చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం

**-ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త-బాలసముద్రం:

ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాల యంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమీషనర్‌లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 10, హెల్త్ అండ్ సాని టేషన్ 07, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 08, టౌన్ ప్లానింగ్ 31, ఉద్యాన వన విభాగం 01, మొత్తం 57 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, రవీందర్ యాదవ్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమీషనర్ రవీందర్, టిపిఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదాసంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రావుపద్మ

ప్రభాతవార్త- బాలసముద్రం:



అయోధ్యక్ష బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా హన్మ కొండ జిల్లా 54వ డివిజన్ పరిధిలోని దాసంజ నేయస్వామి ఆలయంలో బిజెపి హను మకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఐడి స్క్రీన్‌పై అయోధ్యలో ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోడిచే జరుగుతున్న ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని స్థానిక ప్రజలతో కలిసి వీక్షించారు.




# ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రజా వాణిలో వివిధ సమస్యలతో ప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్క రించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేష్ కుమార్, వి.సుహాసిని లతో కలిసి ప్రజలనుంచి ప్రజావాణి ఫిర్యా దులను స్వీకరించారు. ఈసందర్భంగా 44ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్క రించేందుకు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా కొడకండ్ల మండలం రామవరం గ్రామంనుంచి స్టేషన్‌ఘన్‌పూర్ మండలం కొత్తపల్లి గ్రామం, దేవరుప్పుల మండలం కడవెండి గ్రామం, లింగాల ఘణపురం, నర్మెట మండలం గౌడవరం గ్రామం తదితర గ్రామాల నుంచి సంబంధిత బాధితులు వారి సమస్యలపై చేసుకున్న ఫిర్యాదులను కలెక్టర్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్‌డీవో మొగులప్ప, సీపీఓ ఎస్‌కె.ఇస్మాయిల్, డీఈవో రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, డిడబ్ల్యుఓ జయంతి, డీఏవో వినోద్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్, డీపీవో రంగాచారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22 ప్రభాతవార్త :



బీఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో హన్మకొండ కలెక్టర్ కార్యా లయంలో సోమ వారం అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తాకు కేయూ పరిధిలో, జిల్లా లో ఉన్న జూని యర్ కళాశాల, హైస్కూల్ దగ్గర రోడ్డుప్రమాదాల నివారణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయా లని వినతిపత్రం అందచేశారు. గత పదిరోజుల వ్యవధిలో కేయూ మొదటిగేటు ముందు రెండుసార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయని, ప్రమా దంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందారని తెలిపారు. దీనికి ప్రధాన కారణం గేట్‌ముందు స్పీడ్‌ను అదుపుచేసేందుకు స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడమే నని భావిస్తున్నట్లు తెలిపారు. కేయూపరిధిలో జిల్లాలోని జూనియర్ కాలేజీలు, హైస్కూల్‌ల పరిసర ప్రాంతాలన్నింటి వద్ద స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించడంకోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ ఇన్‌చార్జి కళ్లెపల్లి ప్రశాంత్, అధ్యక్షులు శివకుమార్ కమ్మర్‌పల్లి, ప్రధాన కార్యదర్శి నర్సింహా పాల్గొన్నారు.

# నడికూడలో అన్నదాన కార్యక్రమం

నడికూడ,ప్రభాతవార్త:

అయోధ్య రామమందిరంలో రాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో హనుమాన్ ఆలయ సన్నిదిలో ఆలయ కమిటి ఆద్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహంచారు.ఈ కార్యక్రమానికి గ్రామంలోని గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



## జనగామ వార్త

# మైనార్టి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(బాలురు)లో అడ్మిషన్లు ప్రారంభం

*జనగామ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలుర) జనగామలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్‌మీడియంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులకు 60మైనార్టీ, నాన్‌మైనార్టీ 20 ప్రవేశాలకు విద్యార్థులు ఫిబ్రవరి 6వరకు వెబ్‌సైట్‌లో గాని నేరుగా కళాశాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. మరిన్ని వివరాలకు 9912230123 లేదా 9989676352 సెల్‌నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# ఉమామహేశ్వర దేవాలయంలో కలెక్టర్ ప్రత్యేకపూజలు

*జనగామ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ ఉమామహేశ్వర గుడిలో శ్రీసీతారాముల కల్యాణానికి ముఖ్యఅతిథిగా హాజరైన జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ప్రత్యేకపూజలు నిర్వహించారు. మొదట గుడి ఆలయ పూజారి రాజేష్‌భార్గవ కలెక్టర్ శివలింగయ్య ను పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతంపలికి కలెక్టర్ చేతులమీదుగా శ్రీసీతారాముల పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈసందర్భంగా దేవాలయ ప్రాంగణంలో జైశ్రీరామ్ జైసీతారాం అంటూ రామనామ స్మరణతో మారుమోగింది. శ్రీకాంత్, రఘు, ప్రకాష్, నర్సింగరావు, ప్రభాకర్, శ్రీనివాస్, రాజు, చారి, విగ్నేష్, వినయ్, అనురాధ, రేణుక, హైమ పాల్గొన్నారు.

# అయోధ్యరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా మహా అన్నదానం

*జనగామ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :*



అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం జరుగు తున్న సందర్భంగా జనగామ పట్టణంలోని పోచమ్మ గుడివద్ద సోమవారం మహా అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. అయోధ్యలో రామమందిరం నిర్మించడం చారిత్రాత్మకమైన విషయమని, శ్రీరామచంద్రమూర్తి దీవెనలు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండపద్మ యాదగిరిరెడ్డి, గుడి పెద్దలు కొల్లూరు లక్ష్మయ్య, ఆంజనేయులు, అధ్యక్షులు నిడిగొండ కృష్ణ, కార్యవర్గ సభ్యులు పాలబిందెల ఆంజనేయులు, శ్రీను, శేఖర్, గోపి,రాములు, రమేష్, వెంకటనర్సయ్య, కేశవులు, కూరగాయల లింగయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మార్మోగిన రామనామ స్మరణ..

*జనగామ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలకేంద్రాలు, గ్రామాలు, పల్లెల్లో రామనామ స్మరణతో మార్మోగాయి. సోమవారం అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అన్ని జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు, పల్లెల్లో అయోధ్యలో జరిగే విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం లైవ్‌ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కాషాయపు జెండాలు, తోరణాలతో అన్ని పురవీధులలో ఏర్పాటు చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది. భక్తాంజనేయ స్వామి దేవాలయాలు, వివిధ ప్రాంతాలలో శ్రీసీతారామ లక్ష్మణులకు ప్రత్యేక అలంకరణలతోపాటు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దఎత్తున మహా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. జనగామ పట్టణంలోని బాణాపురంలోని శ్రీవేంకటేశ్వరుని స్వామి ఆలయంస్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించగా, పాత బీటుబజార్‌లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం నిర్వహించే ప్రదేశంలో అయోధ్యలో జరిగే విగ్రహ ప్రతిష్టాపన లైవ్‌ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాతబీటుబజారుతోపాటు రైల్వేస్టేషన్ ఏరియా నుంచి నెహ్రూపార్కు వరకు వీధులు మొత్తం



కాషాయపురంగు జెండాలతో పండుగ వాతావరణం నెలకొంది.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా పోచమ్మ గుడివద్ద శ్రీరాములవారి ప్రత్యేక చిత్రపటం ఏర్పాటుచేసి ప్రత్యేకపూజల అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే గుండ్లగడ్డలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయాలలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. బాలాజీనగర్ శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆలయంలో కొలువుదీరిన శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాములకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. జనగామ మండలం పెంబర్తిలోని రామాలయంలో శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించారు. గానుగుపహాడ్ గ్రామంలో శ్రీసీతారామలక్ష్మణ విగ్రహాలతో కలిసి ప్రజలు శోభాయాత్ర నిర్వహించారు. పాలకుర్తి మండలం వల్మిడిలో శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేకపూజలు నిర్వహించారు. రఘునాథపల్లిలోని శ్రీ మహాదేవస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ కూరెల్లి ఉపేందర్‌తో పాటు పలువురు పాల్గొని శ్రీరాముడి నామాన్ని జపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరిగొప్పులలోని స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీసీతారామలక్ష్మణులకు అభిషేకాలు, ఆంజనేయస్వామికి చందనాభిషేకం నిర్వహించి గ్రామ పురవీధులలో స్వామివార్లకు శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా బచ్చన్నపేట, లింగాలఘణపురం, దేవరుప్పుల, కొడకండ్ల తదితర మండలాలు, గ్రామాలలోని శ్రీసీతారాములకు, భక్తాంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేకపూజలు నిర్వహించడంతో రామనామ స్మరణతో మారుమోగాయి.

# క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు ప్రణయ్‌కుమార్‌కు డాక్టరేట్

*జనగామ రూరల్, జనవరి 22 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి కళాశాల అధ్యాపకుడు, కేయూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధకుడు ప్రణయ్‌కుమార్.బీవీ కి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ప్రణయ్‌కుమార్ "సెంటిమెంట్ అనాలసిస్ యుజింగ్ లింగ్విస్టిక్, సోషల్ ఆట్రిబ్యూట్స్ అండ్ డీప్ లెర్నింగ్ ట్రాన్స్ఫార్మర్ టెక్నిక్స్" అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని విభాగ ఆచార్యులు ఆచార్య ఎం.సదానందం పర్యవేక్షణలో పూర్తిచేశారు. హన్మకొండకు చెందిన డాక్టర్ ప్రణయ్‌కుమార్ బీవీ.ప్రస్తుతం జనగామ క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో 20సంవత్సరాలుగా అధ్యాపకులుగా సీఎస్‌ఈ విభాగంలో సేవలు అందిస్తున్నారు. ప్రణయ్‌కుమార్ అనుభవం తమ కళాశాలలో అభినందనీయమని, పీహెచ్‌డీ పట్టా అందుకోవడంలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమని కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి అభినందించి సన్మానించారు. ఈసందర్భంగా పలువురు కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

# రామనామంతో మార్మోగిన పల్లెలు

*తరిగొప్పుల, జనవరి 22 ప్రభాతవార్త :*



అయోధ్య లోని రామునివిగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరిం చుకుని మండలకేంద్రంలోని అన్ని గ్రామాలలోని దేవాల యాలలో ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తరిగొప్పుల స్థానిక భక్తాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో గణపతిపూజ, సీతారామ లక్ష్మణులకు అభిషేకం, ఆంజనేయస్వామి వారికి చందనాభిషేకం, భక్తుల 21మాలల హనుమాన్‌చాలీసా స్తోత్రత పారాయణం, అనంతరం గ్రామ పురవీధులలో స్వామివార్ల శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. భక్త కమిటీ ఏర్పాటుచసిన ఎల్‌ఈడీ స్క్రీన్ ప్రత్యక్షప్రసారంలో అయోధ్య బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు చెప్పాల సతీష్‌శర్మ, బృంగి పరమేశ్వర్, శివాజీ, పోతులూరయ్య, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి

*పాలకుర్తి, జనవరి 22 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కత్తిసైదులు, పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు నల్ల నాగిరెడ్డి, ఎంపీపీ, జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు, మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, బీఆర్‌ఎస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పాలకుర్తి సర్పంచ్ యాకాంతరావు, కడుదుల కరుణాకర్‌రెడ్డి, ముఖ్యనాయకులు ఆలయ ఈవో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# మహాదేవస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

*రఘునాథపల్లి, జనవరి 22 ప్రభాతవార్త :*



అయోధ్య బాలరా ముని ప్రాణప్రతిష్ఠ సందర్భం గా మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ కూరెల్లి ఉపేందర్‌తోపాటు పలువురు పాల్గొని శ్రీరాముడి నామాన్ని స్మరించి స్వామివారికి ప్రత్యేకపూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామిశెట్టి శంకరయ్య, శ్రీనివాస్‌శర్మ, కూరెల్లి వేదకుమార్, కూరెల్లి వినయ్‌కుమార్, చీమలపాటి శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

## అయోధ్యలో రామయ్యకి నర్సంపేటలో

# అంజనేయుడికి ఘనంగా అభిషేకాలు

నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

స్థానిక నర్సంపేట పట్టణం యందు సోమవారం రోజున స్థానిక నర్సంపేట పట్టణము యందు శ్రీశ్రీధర్మశాస్త్ర అయ్యప్పదేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో అంజనేయస్వామికి అభిషేకం నిర్వహించగా అయోధ్యలో బాలరామయ్యా ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఆంజనేయస్వామి విగ్రహానికి అభిషేకాలు నిర్వహించగా పాలు పెరుగు, నెయ్యి, కుంకుమ, పసుపు, పంచామృతాలతో పాలాభిషేకంతో పూజలు ఘనంగా నిర్వహించగా నూతన వస్త్రాలతో స్వామివారిని అలంకరించి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొద్దుల దివాకర్, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్తా, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, ఇరుకుల్ల వీరలింగం, వంగేటి గోవర్ధన్, పాలకుర్తి శ్రీనివాస్, దొడ్డ వేణు, మల్యాల రాజు, ఆకుల ప్రభాకర్, అనంతుల రాము, విఎస్ఆర్ ఫ్యామిలీ మార్ట్, శ్రీకన్యా ఫ్యామిలి మార్ట్ యాజమాన్యాలు బుస రాజు, శ్రీరంగం వేణుగోపాల్, గందె వెంకటేశ్వర్లు, తోట రామ్మోహన్‌గుప్తా, పుల్లూరి ప్రవీణ్‌కుమార్, గన్నేపల్లి శ్రీనివాస్‌గుప్తా, బూస విజయ్, బాదం విజయ్, మేడిశెట్టి సదానందం, శింగిరికొండ ప్రశాంత్, అర్చకులు, గురుస్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ద్వారకపేటలో..

అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకొని పట్టణంలోని ద్వారకపేట శ్రీవేణుగోపాల వెంకటేశ్వరస్వామి అభయాంజనేయస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గందం నరేందర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పురప్రముఖులు, పూజారుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



### ఖానాపురంలో..

అయోధ్య రామమందిరంలో రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలంలోని బుధరావుపేట, ధర్మరావుపేట, అశోక్‌నగర్, రంగాపురంతో పాటు మండల కేంద్రంలో అన్ని ఆలయాల్లో రాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం నుండి రామనామస్మరణతో మర్మోగాయి. ఈ కార్యక్రమంలో అన్ని ఆలయాల కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు పారిశుద్ధ్యం బందీగా నిర్వహించాలని లేకపోతే అధికారులపై చర్యలు తప్పవని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అధికారులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పారిశుద్ధ్యం అటుకెక్కిందని, మిషన్ భగీరథ పనులు ఇతర అభివృద్ధి పనులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండు కోట్లతో నిర్మించిన కూరగాయల మార్కెట్‌లో ఎందుకు ఏర్పాటు చేయలేదని వాటిపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ పేరుతో రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని పారిశుద్ధ్యం పనులు పూర్తి స్థాయిలో నిర్వహించడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రాభోయే వారం రోజుల్లో పారిశుద్యంపై కఠినంగా వ్యవహరించాలని మిషన్ భగీరథ పనులు మార్చి చివరి కల్లా పూర్తి చేసి పట్టణ ప్రజలకు ప్రతి రోజు నీరు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులు సూచించారు. అనంతరం డీఫ్లోర్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని అట్టి ప్రాజెక్టును నర్సంపేట పట్టణానికి త్రాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని గ్రీన్ ల్యాండ్స్ రియల్ ఎస్టేట్ వెంచర్లపై పూర్తి సమాచారం అందించాలని సూచించారు. అధికారుల కొతర నివారించాలని, మున్సిపాలిటీలోని అన్ని విభాగాలకు అధికారులను నియమించాలని అందుకు సంబంధించిన వివరాలను అందించాలని కమీషనర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, ఎలకంటి విజయకుమార్, పెండెం లక్ష్మి, ములుకల వినోద, ఓర్సు అంజలి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## భవ్యరామమందిర ప్రారంభం

-మండలంలో పండుగ పర్వం



నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త

అయోధ్య రామమందిర నిర్మాణం, బాలరాముని ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్లబెల్లి మండలంలో పండుగ పర్వం అంగరంగ వైభవంగా కొనసాగింది. మండలంలోని అన్ని గ్రామాలలో స్థానిక హనుమాన్ దేవాలయాల వద్ద సీతారాములకు ప్రజలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సకలదేవత హోమం, తోరణబంధం ఏర్పాటు చేయడంతో పాటు తాత్కాలిక నమూన దేవాలయాన్ని ఏర్పాటు చేసి అందులో బాలరాముని ప్రతిమను ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజలు భజనలు నిర్వహించడంతో పాటు భక్తులు కోలాటాలు, నృత్యాలు చేశారు. దాతల సహకారంతో మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీఅయోధ్యశ్రీసీతారామతీర్ధ ట్రస్ట్ సభ్యులు కార్యనిర్వాహణ నిర్వహించగా స్థానిక దేవాలయాల పూజారులు కొండా లక్ష్మణస్వామి, బూర్కపు శ్రీనివాసశర్మలు భక్తులకు ఆశీర్వాదాన్ని అందించి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులే కాక వివిధ గ్రామాల భక్తులు, ప్రముఖులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి



దుగ్గొండి, జనవరి 22, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే నాణ్యమన వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం, ఉచిత వైద్యం, మందులు పంపిణి చేస్తుంద న్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీస్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. పౌష్టికాహారం తసుకుంటే జన్మనించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తార న్నారు. గర్భిణీస్త్రీలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాప్ నర్సు సబిత, మంజుల, హెల్త్ అసిస్టెంట్లు రహెమాన్, చాణిక్య, పాల్గొన్నారు.

## పేదలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి



నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

రైతులకు రెండు లక్షల పంట రుణాలు మాఫీ,రైతు భరోసా, వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్, పేదలకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇందిరమ్మ ఇళ్లు,కౌలు రైతుల గుర్తింపు,కూలీల కుటుంబాలకు 12 వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ డిమాండ్ చేశారు.ఈ మేరకు అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్),అఖిల భారత ప్రజాతంత్ర వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐఏడబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నర్సంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి మెమోరండం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం 45 రోజులు దాటిన ఇచ్చిన హామీలను అమలు చేసే ప్రక్రియ చేపట్టకపోవడం సరైనది కాదన్నారు.హామీల అమలుకై రాష్ట్రంలో వివిధ తరగతుల ప్రజానీకం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని వారి ఆశలను అడియాశలు చేయకుండా తక్షణమే అమలుకు పూనకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు ఇచ్చిన 2 లక్షల పంట రుణాల మాఫీ రైతు భరోసా వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ తక్షణమే అమలు చేయాలన్నారు.వ్యవసాయ కార్మిక కుటుంబాలకు 12వేల రూపాయలు అందించాలని కోరారు.ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను గుర్తించి రక్షించి పేదలకు పంచి పట్టాలు ఇవ్వాలని అన్నారు.హామీలను అమలు చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అనుమాల రమేష్, సాంబయ్య, బాబు, కుమారస్వామి, బిందు, జయ కోమలి, సమ్మక్క, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసిన పశుమిత్ర సంఘం సభ్యురాలు



నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పశుమిత్ర సంఘం సభ్యురాలు సోమవారం కలిసి మేము గత 8 సంవత్సరాలుగా గ్రామాలలో పశువులకు వైద్య సేవలు అందిస్తున్నామని మాకు ప్రభుత్వం నుండి గౌరవ వేతనం రావడం లేదని ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వ నుండి మాకు గౌరవ వేతనం ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పశుమిత్ర సంఘం అధ్యక్షురాలు దూపటి పుష్పలత, శారద, విజయ, శిరీష, సభ్యురాలు కలవడం జరిగింది.

## సర్పంచ్‌ల పదవిగడువును పెంచాలి



నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త

కరోనా కష్టకాలంతో పాటు సర్పంచ్‌గా ఎన్నికైన అనంతరం సుమారు 8 నెలల తర్వాత చెక్‌పవర్ రావడంతో ఇబ్బందులను ఎదుర్కొన్నామని దానిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే సర్పంచ్‌ల పదవి గడువును మరో రెండు సంవత్సరాలు పెంచాలని కోరుతూ తెలంగాణ ఫైనాన్స్ కమీషన్ శ్రీమతి స్మితసబర్వాల్, రాష్ట్ర మంత్రి సీతక్కకు నల్లబెల్లి మండల సర్పంచ్‌లు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నానబోయిన రాజారాం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లుగా ఎన్నికైన నాటి నుండి సుమారు 8 నెలల వరకు ఎంపిటిసి ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో సర్పంచ్‌లకు పదవీ బాధ్యలను ప్రభుత్వం అందించలేదని అదేవిధంగా కరోనా కష్టకాలంలో సైతం సుమారు సంవత్సర కాలం చెక్ పవర్ అందించకపోవడం పట్ల తమ చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొన్నామని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులను సర్పంచ్‌లకు అందించడంతో పాటు మరో రెండేళ్ల పదవీ కాలాన్ని పెంచాలని, ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**భూపాలపల్లి, జనవరి22, (ప్రభాతవార్త)**

సింగరేణిలోని విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి కాలరీస్ కంపనీ హెడ్ ఆఫీస్ కొత్తగూడెంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అనంతరం సింగరేణి సీఎండీ ఎన్ బలరాంకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోల్‌మైన్స్ పెన్షన్ 50 శాతంకు పెంచాలని, సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సింగరేణి ఆసుపత్రులలో మెరుగైన ఉచిత వైద్యం అందజేయాలని, సీఎంపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు 40 శాతం కోత విధించకూడదని, మెడికల్ కార్డు 25 లక్షలకు పెంచాలని, ఉద్యోగులకు, అధికారులకు ఒకే విధమైన మెడికల్ కార్డు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తం, గ్యారంటీ స్కీంలను వర్తింప చేయాలని కోరారు.




తెల్లకార్డులను అందజేసి వృద్దాప్య పెన్షన్ అందజేయాలని, 20 లక్షల గ్రాట్యూటి 1.7.2016 నుండి చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అలవందర్ వేణుగోపాల్, భూపాలపల్లి ప్రధాన కార్యదర్శి గీట్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు మాడుగుల సమ్మిరెడ్డి, బొట్ల స్వామి, కొండపాక సాంబయ్యగౌడ్, కోశాధికారి తోట రాజయ్య, గాజర్ల కోమురయ్య, మారేపల్లి రామస్వామి, భీమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కళ్యాణ మహోత్సవం

**భూపాలపల్లి, జనవరి22, (ప్రభాతవార్త)**



అయోధ్య రామ మందిర్‌లో శ్రీ సీతారామచంద్రస్వామి ప్రతిష్ట మహోత్సవంను పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని కృష్ణాకాలనీ శ్రీ సద్గురు రాధాకృష్ణ గీతా మందిర్‌లో అత్యంత వైభవంగా శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం హనుమాన్ టెంపుల్ నుండి రామాలయం వరకు నగర సంకీర్తన అనంతరం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అయ్యప్పస్వామి ఆలయంలోని వెంకటేశ్వరస్వామి మండపంలో శ్రీరామ భజన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలువురు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఘనంగా మజీద్ వార్షికోత్సవం

**భూపాలపల్లి, జనవరి22, (ప్రభాతవార్త)**



భూపాలపల్లి పట్టణంలోని మర్కజ్ మస్జీద్ యాసీన్ వార్షికోత్సవంను పురస్కరించుకొని మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిధిగా ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరవు హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్జీద్ కమిటీ వారు ఎంఎల్ఏకు సర్వ సృష్టికర్త అయినటువంటి అల్లాహ్ మానవులందరికి మార్గదర్శకంగా చిట్ట చివరి మహ్మద్ ప్రవక్త గారిపై పంపినటువంటి అంతిమ దైవ గ్రంథం దివ్య ఖురాన్ బహుకరించారు. అనంతరం మాట్లాడుతూ మానవులంతా ఒక్కటే అని మనమంతా అన్నదమ్ముల వలే కలసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కాంగ్రేస్ అధ్యక్షులు ఎండి ఫాజిల్, మండల కో ఆప్షన్ మెంబర్ చోటేమియా, నాయకులు జోగుల సమ్మయ్య, అప్పం కిషన్, ముంజాల రవీందర్, అంబాల శ్రీనివాస్, మర్కజ్ మస్జీద్ స్టేట్ ప్రసిడెంట్ ఇల్యాస్, డిస్ట్రిక్ట్ ప్రసిడెంట్ మాకసూద్, భూపాలపల్లి జనరల్ సెక్రటరి అజమాత్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న సీఐకి సన్మానం

**భూపాలపల్లి, జనవరి22, (ప్రభాతవార్త)**

భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి కరీంనగర్ జిల్లా ధర్మపురికి బదిలీ కాగా తోటి ఉద్యోగులు సోమవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళుతున్న సీఐ రాంనర్సింహారెడ్డికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వల్పాటి సాంబయ్య, పున్నంచందర్, హెడ్ కానిస్టేబుల్స్ డి.మల్లయ్య, రమణయ్య, శ్రీనివాసాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థుల విషయ పరిజ్ఞానానికి చెకుముకి పరీక్షలు

**తరిగొప్పుల, జనవరి 22 (ప్రభాతవార్త) :**



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సర్వశిక్షాభియాన్ వారి సహకారంతో చెకుముఖి పరీక్షను తరిగొప్పులవ మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులలో ప్రావీణ్యతను పెంచుటకు ఈసైన్స్ పరీక్షలు దోహదపడుతాయని తెలిపారు. ప్రతీయేటా చెకుముకి విజ్ఞాన పరీక్షలను నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి, మండలస్థాయిలో ఉన్నత ప్రతిభ చూపిన విద్యార్థులకు ఫిబ్రవరి 3వ తేదీన జిల్లాస్థాయి టాలెంట్ పరీక్షలు, రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు ఫిబ్రవరి 9,10, 11తేదీలలో జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాదె జోసెఫ్ బేబీ, మహ్మద్‌యూసుఫ్‌పాషా, కొండం రజని, జీడికంటి నర్సయ్య, ఆవుల అమర్‌నాథ్, ప్రజ్ఞాపురం ప్రవీన్‌కుమార్, ఆడెపు శ్రీనివాస్, కందకట్ల నీరజ, అన్వర్ సుల్తాన, సీఆర్పీ తాటికొండ మహాలక్ష్మీ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహణ

**పాలకుర్తి, జనవరి 22 (ప్రభాతవార్త) :**



పాలకుర్తి మండలకేంద్రంలో గణితంపట్ల ఆసక్తి, అభిరుచిని విద్యార్థులలో పెంపొందించడానికి గణిత టాలెంట్ పరీక్షలు దోహదపడుతాయని తెలంగాణ గణిత ఫోరం మండలశాఖ అధ్యక్షులు ఒరుగంటి రమేష్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి గణిత టాలెంట్ పరీక్షలో ప్రథమ స్థానం గూడూరు జడ్పీహెచ్ఎస్‌కు చెందిన బి.సంధ్య, ద్వితీయస్థానంను చెన్నూరుకు చెందిన జె.నితిన్, తృతీయస్థానం మల్లంపల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన కె.అంజలి, పాలకుర్తి టీఎస్‌డబ్ల్యు ఆర్ఎస్‌కు చెందిన జె.సాయిపూజ విద్యార్థులు ఈనెల 27న జిల్లాస్థాయిలో జరిగే గణిత టాలెంట్ పరీక్షకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శోభారాణి పాల్గొని విజేతలకు తెలంగాణ గణిత ఫోరం పాలకుర్తి శాఖ పక్షాన బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో మండలంలోని గణిత ఉపాధ్యాయులు దీప, ప్రవీణ్‌కుమార్, పాపయ్య, శోభ, ఆశ్లేష పాల్గొన్నారు.

## బాలాజీనగర్ శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో విశేషపూజలు

**జనగామ టౌన్, జనవరి 22 (ప్రభాతవార్త) :**



అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగ జనగామ పట్టణంలోని బాలాజీనగర్ శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ ఆయలంలోనే కొలువుదీరిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వాములకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయోధ్యలో ప్రధాని మోదీ చేతులమీదుగా జరిగిన ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారం తిలకించి పులకించిపోయారు. అయోధ్య రామమందిరాన్ని దర్శించుకున్న అనుభూతిని పొందారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ భర్త సుగుణాకర్‌రాజు పాల్గొని అయోధ్య బాలరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ ధర్మకర్త చైర్మన్ మెరుగు సుధాకర్, నిర్వాహక కమిటీ సభ్యులు దూడల రమేష్ పద్మతోపాటు నిర్వహణకు సహకరించిన భక్తులను అభినందించారు. కులమతాలకు అతీతంగా పాల్గొన్న ఈ కార్యక్రమం రాబోయే పండుగలకు మరింత స్ఫూర్తినిస్తుందని ఆకాంక్షించారు.

## వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

**దేవరుప్పుల, జనవరి 22 (ప్రభాతవార్త) :**

దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి విద్యుత్‌కేంద్రంలో మంగళవారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు టీఎస్ఎన్‌పీడీసీఎల్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరిచినట్లు తెలిపారు. ఈ సదస్సులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్స్ మార్చడం, ఓల్టేజీ హెచ్చుతగ్గులు తదితర సమస్యలపై వినియోగదారులు తమ సమస్యలు వ్రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని స్థానిక ఏఈ రాజవర్ధన్ తెలిపారు.

## రామాలయ నిర్మాణానికి విరాళం

**చిట్యాల, జనవరి 22, (ప్రభాతవార్త)**



మండలకేంద్రంలో నిర్మించనున్న రామాలయ నిర్మాణానికి కటు కూరి తిరుపతమ్మ(కళ్యాణి), మొగిలి దంపతులు రూ.51,116వేలను విరాళంగా ప్రకటించారు. ఈమేరకు అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠ కార్యక్రమంలో విరాళానికి సంబంధించిన చెక్కును మొగిలి సతీమణి తిరుపతమ్మ ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు.

## అత్యంత వైభవంగా శ్రీసీతారామచంద్రస్వామి శోభయాత్ర



గార్ల, జనవరి22 ప్రభాతవార్త: అయోధ్య రామమంధిరంలో బాలరాముడు (రామ్‌లల్లా) ప్రాణప్రతిష్టను పురస్కరించుకొని మండలంలో అన్నిగ్రామపంచాయితీలలోని గ్రామాలలో





ప్రాణప్రతిష్ట ఉత్సవకమిటిల ఆద్వర్యంలో శ్రీసీతారామచంద్రస్వామి ఉద్సవ విగ్రహాల శోభయాత్ర అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. తెల్లవారుజామునే నిద్రలేచి తలంటు స్నానాలు ఆచరించి, ఇంటిముంగిట ముగ్గులతో అలంకరించి, ఇంట్లో పూజమంధిరం రాముడికి, తులసితోట వద్ద దీపాలువెలిగించి పూజలు చేసి నైవేద్యం సమర్పించి శ్రీరామ నామంను జపించారు. మండల పరిధి మర్రిగూడెం, సీతంపేట, రాంపురం, మద్దివంచ, గోపాలపురం, పినిరెడ్డిగూడెం, పోచారం, ముల్కనూరు, పుల్లూరు, తదితర గ్రామాలలో ప్రాణప్రతిష్ట కమిటి, రామభక్తులు, ప్రముఖులు, ప్రజలు ప్రత్యేక సంప్రదాయ దుస్తులు ధరించి ఆయా ఆలయాలలో రాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ విగ్రహాలను పురవీధుల గుండా శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వంతకసంఘ భవన్‌లో, పుట్టకోట శ్రీకోదండరామ చంద్రస్వామి ఆలయం నుండి వివిధ రకాల పూలతో అలంకరించిన రథంపై శ్రీరామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను అలంకరించి అయోద్య రామప్రతిష్ట ఉత్సవ కమిటిల ఆద్వర్యంలో శోభయాత్రలో ఇంటింట నుండి మతాలకు అతీతంగా మగవారు తెలుపు, మహిళలు పసుపు,గంధం రంగు దుస్తులను ధరించి సన్నాయి మేళతాళాలు, డిజే రామపాటలు, కోలాటాలు వేస్తు పురవీధుల గుండా శోభయాత్రను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. జైశ్రీరాం..జైశ్రీరాం భక్తుల నామస్మరణాలతో వీధులన్ని మారుమ్రోగగా తెలుపు, పసుపు రంగు దుస్తులతో వీధులన్ని అలంకరణగా మారాయి. అనంతరం కమిటిలు లడ్డు, పులిహోర ప్రసాదాలను ప్రజలకు వితరణ చేశారు. పోచారం, మర్రిగూడెం, మద్దివంచ గ్రామాలలో సాయంత్రం దాతల సహకారంతో మహాఅన్నదానం నిర్వహించారు. ఇంటిముంగిట్లో రంగవల్లిల వద్ద దీపాలు వెలిగించి టపాసులు, బాంబులు కాల్చి చేసిన సంబురాలతో శ్రీరామ దీపావళి పండుగను సంతరించుకుంది. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రాణప్రతిష్ట కమిటిలు, అత్యధికంగా మహిళలు, పిల్లలు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృందం

గార్ల, జనవరి22 ప్రభాతవార్త: కాయకల్ప ప్రోగ్రాం పీర్ అసెస్‌మెంట్‌లో భాగంగా సోమవారం



కాయకల్ప బృందం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి తనిఖీలు చేశారు. ఈసందర్భంగా సివిల్ ఆసుపత్రిలో బృందం ఆసుపత్రి రికార్డులను పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి పరిసరాలలను, మరుగుదొడ్లు, ఆసుపత్రి థియేటర్‌ను, కాన్పుల గదిని, అత్యవసరవార్డు, మినిసర్జరి, ఇంజక్షన్, ఓపిగది, ఆక్సిజన్ ప్లాంటు, పరిశీలించి నిర్వహిస్తున్న విధానాలను చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. వివిధ రకాల వ్యాధులు, వాటి సంక్రమణ, వాటి నివారణ గూర్చి వారు ఆసుపత్రి వైద్యులకు వివరించి చర్చించారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్ ఆద్వర్యంలో వైద్యులు సిబ్బందితో కలిసి అధికార బృందాన్ని శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందించారు. ఈకార్యక్రమంలో కాయకల్ప బృందం అధికారులు డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ జయశంకర్, డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా డి.సి.హెచ్.ఎస్ వెంకటవెంకటరాం, శేఖర్, సత్యనారాయణ, సూపరిండెంట్ డాక్టర్ రమేష్, వైద్యులు డాక్టర్ హన్మంతరావు, సిబ్బంది, తదితరులున్నారు.

## శ్రీరామ పాదుకలకు ప్రత్యేక పూజలు



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి22,ప్రభాతవార్త అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట అనంతరం ఉత్సవాల్లో శనిగపురం రామాలయంలో సోమవారం డిహెచ్‌పి ఆధ్వర్యంలో శ్రీరామ పాదుకాభిషేకం ఘనంగా నిర్వహించారు శ్రీరామ పాదుకలకు పంచామృతపూజ, అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహిచంగా బిసికాలనీ లో జెబిసి రాష్ట్ర నాయకులు శంతన్‌రామరాజు దంపతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిహెచ్‌పి కార్యనిర్వహక్ గొర్రె చిట్టిబాబు మాట్లాడుతూ ఐదు వందల సంవత్సరాలుగా కోట్లాది మంది హిందువులకు తీరని కలగా ఉన్న అయోధ్య ఆలయ ప్రతిష్టాపన జరుగడంతో ప్రతి హిందువు కల నెరవేరిందన్నారు. భవిష్యత్తులో సనాతన ధర్మ పరిరక్షణకు అట్టడుగు వర్గాలు ఆద్యాత్మిక భక్తిబావం, సామాజిక సేవాదృక్పథం అలవర్చుకొని సన్మార్గంలో నడువాలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పి జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి సుగుణ, శంకర్‌మేస్త్రి, వీరన్న, మహేందర్, వీరేందర్, విష్ణు, ఉదయమ్మ, భారతమ్మ, కృష్ణ, సుదర్శన్, రాజమ్మ, రమ్య, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసిన కేసులో ఏడుగురికి ఏడాది జైలు

మరిపెడ,జనవరి22,ప్రభాతవార్త దాడిచేసి గాయపర్చిన కేసులో ఎడుగురికి జైలుశిక్ష పడినట్లు ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మాట్లాడుతూ చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన 7గురికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఏడాది జైలుశిక్షతో పాటు జరిమానా విదించారన్నారు. 2015లో జయ్యారంలో మధ్యాహ్న భోజన వంట చేసే సమయంలో మహిళా సంఘాల గ్రూప్‌ల మద్య గొడువ జరుగగా జయ్యారంకు చెందిన బొయిన మనెమ్మ 2015లో పిర్యాదు చేశారని అప్పటి ఎస్సై వై.కృష్ణకుమార్ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయగా కోర్టులో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టి పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్ వాదించారు. పూర్వాపరాలు పరిశీలించిన జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత నిందుతులైన నాన్నం నర్సమ్మ, అప్పనబోయిన పాపమ్మ, అప్పనబోయిన మధనమ్మ, మంకెన సైదమ్మ, దుండిగల భద్రయ్య, గంగరబోయిన పుల్లమ్మ, అందెం ఉప్పల్‌రెడ్డిలకు ఏడాది జైలుశిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1100జరిమానా విదిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా కోర్టు కానిస్టేబుల్ రామ్ నారాయణను, తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబు, సిఐ రాజు, ఎస్సై తాహెర్‌బాబాలను బాధితులు అభినందించారన్నారు.

## రామాలయంలో ఎమ్మెల్యే దంపతులు పూజలు

మహబూబాబాద్, జనవరి22,ప్రభాతవార్త



అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని రామాలయంలో సోమవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్-ఉమ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అయోద్యలో రామప్రతిష్టాపనతో 500ఏళ్ల నాటి ప్రజల కల నేటితో సాకారమైందన్నారు. అర్చకులు ఏర్పాటు చేసిన హోమంలో పాల్గొని జిల్లా ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట వార్డు కౌన్సిలర్ పోతురాజు, కోడి శ్రీను, నాగలక్ష్మి, పార్టీ నాయకులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గార్ల, జనవరి22 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు మోరి మీద నుండి జారిపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన విషాదసంఘటన సోమవారం జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ భిక్షం తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పుల్లూరు గ్రామానికి చెందిన చిలుకూరి చంద్రయ్య(41) రోజు కూలీపనులు చేసుకుంటు కుటుంబంతో జీవనం గడుపుతున్నాడు. ఈనెల 1వతేదిన మద్యాహ్న సమయంలో పుల్లూరు గేటుకుంట మోరి వద్ద ప్రమాదవశాత్తు మోరిమీది నుండి జారిపడగా కుటుంబసభ్యులు ఖమ్మం మమత ఆసుపత్రి చేర్పించారు. చికిత్స పొందుతు మృతి చెందినట్లు మృతుడి కుమారుడు చిలుకూరి రామ్‌చరణ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## రామనామస్మరణతో మారుమోగిన కురవి



కురవి,జనవరి22,ప్రభాతవార్త భారతదేశ ప్రజలు 500సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న అయోద్యలో రామమందిర నిర్మాణం సోమవారం ఎట్టకేలకు పూర్తి అయింది. అందులో భాగంగా అయోద్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట చేసిన సందర్భంగా కురవి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రామభక్తులు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ బైక్‌ర్యాలీలు నిర్వహించడంతో కురవి రామనామస్మరణతో మారమోగింది. ప్రతి ఇంటి ముందు రంగుల హరివిల్లులతో ముగ్గులు వేసి, ఇంటి గుమ్మాలకు మామిడితోరణాలు కట్టుకున్నారు. వివిధ ఆలయాల్లో పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 7గంటలకు రామాలయం వద్ద అన్నదానం చేశారు. రామాలయ నిర్మాణంలో భాగంగా పూర్తి సహాయ సహకారాలు అందించిన ఓం ఫంక్షన్ హాల్ అధినేత చకిరాల భద్రయ్యగుప్తను శాలువాతో సత్కరించారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్

కురవి,జనవరి22,ప్రభాతవార్త



జనవిజ్ఞాన వేధిక వారు ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు నిర్వహించే సైన్స్ సంబరాలలో భాగంగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయిలో సోమవారం కురవి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 8,9,10 తరగతులకు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌కి పాఠశాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.డి వాహిద్, చెకుముకి జిల్లా కన్వినర్ వెంట విజయ్‌రాజ్‌లు తెలిపారు. ఈ నెల 27న మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉంటుందని వారు తెలిపారు. విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, లక్ష్మయ్య, నర్సింహచారి, వెంకన్న, రవీందర్, ప్రభాకర్, కుమారస్వామి, విజయలక్ష్మి, జ్యోతి, కళావతి, ఉదయ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలి



మరిపెడ,జనవరి22,ప్రభాతవార్త డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడ్డ నాయకులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కొండం దశరధ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సైదులుకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని కాంగ్రెస్ నాయకులతో కలసి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో 20డబుల్‌బెడ్‌రూం ఇల్లు పూర్తి కాకముందే బిఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ ఒక్కొక్క ఇంటికి రూ.85వేల చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. వచ్చిన ఇళ్లను పేదలకు ఇవ్వకుండా ధనికులకు ఇవ్వడం ఎంటని వారు ప్రశ్నించారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లపై అక్రమంగా వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంశీకృష్ణ, బిక్షపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటా..**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ, జనవరి 22, ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కొడవటంచ గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఫంక్షన్ హాల్లో సోమవారం ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రజలతో చర్చించి నాదృష్టికి తీసుకురావాలని కార్యకర్తలకు సూచించారు. సమస్యల పరిష్కారం జరిగేలా, అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఎన్నికలు ఏవైనా సరే, గెలుపు దిశగా కార్యకర్తలు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. గత



20సంవత్సరాలు అధికారంలో ఉన్నా లేకున్నా కష్టసుఖాల్లో నావెన్నంటే ఉంటూ తోడ్పాటు అందించిన కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కార్యకర్తలందరికీ తోడుబాటు అవసరమని అన్నారు. కార్యకర్తలందరూ నాకు సమానమని కలిసికట్టుగా ఉంటూ అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులకు అందేలా చూడాలన్నారు. గత ప్రభుత్వం మిగులు రాష్ట్రంగా ఉన్నా తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఆరోపించారు. అప్పులు తీర్చుకుంటూ, ప్రజలకు పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ గుర్తు కృషిచేస్తుందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈసమావేశంలో డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, ఎంపిపి పున్నం లక్ష్మ-రవి, చల్లూరి మధు, జిల్లా నాయకులు ఎన్ఎస్ఆర్ అధినేత నాయినేని సంపత్ రావు, అప్పం కిషన్, సీనీయర్ నాయకులు గూటోజు కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, ఓబిసి మండల అధ్యక్షుడు సోనుగోటి వీరబ్రహ్మం, మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గండి తిరుపతి గౌడ్, లీగల్‌సెల్ జిల్లా నాయకులు బొట్ల సుధాకర్, నాయకులు మేకల భిక్షపతి, కట్టంగూరు మనోహర్ రెడ్డి, ఎర్ల మల్లారెడ్డి, మహమ్మద్ సాబీర్, ముల్కనూరి భిక్షపతి, పత్తి సుధాకర్, పట్టెం శంకర్, బందారి దేవేందర్, బోయిని వినోద్, కుసుంభా నరహరి, నాంసాని రాంబాబు, క్యాతం సదయ్య, బొజ్జం రవి, సూర మహేందర్, సూధనబోయిన ఓంప్రకాష్, భలేరావ్ రామారావు, కాటం సదయ్య, దుద్యాల రాజేశ్వరరావు, పుల్లూరు బాబురావు, బండి మహేందర్ గౌడ్, భలేరావు మనోహర్ రావు, కనకం రమేష్, బొల్లెపల్లి చంద్రమౌళి గౌడ్, సిలువేరి సాంభయ్య, సూరవేణు, కోలేపాక సాంభయ్య, ప్రసంగి, కనకం రమేష్, బానోతు రాజేందర్, నాగపురి మొగిలి గౌడ్, మంచిపెల్లి ఆనందం, కానుగుల తిరుపతి, వైనాల ప్రభాకర్, బైకాని కుమార్, కాశిట్టి రాజయ్య, శ్రీరామ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## చెరువులను నింపాలని ఎమ్మెల్యేకు రైతుల వినతి

*నెల్లికుదురు, జనవరి 22, ప్రభాతవార్త*



మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన రైతులు గ్రామానికి చెందిన మామిడికుంట,నడిమిచెర్వులను ఎస్సారెస్పీ నీటితో నింపి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ రైతులు ఉగ్గ ఉపేందర్, తుప్పతూరి సతీష్,రాజు,తుప్పతురి రాంమూర్తి,వెంకన్న,బొట్టె బుచ్చయ్య, మురళి, స్వర్గం సతీష్,కమటం వినయ్,తుప్పతూరి యాకన్న,జడల రాములు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ...వచ్చేది ఎండాకాలం దృష్ట్యా నీటి ఎద్దడి ఎదురయ్యే అవకాశం ఉన్నందున ఎస్సారెస్పీ కాలువల ద్వార నీటిని తీసుకొచ్చి మా గ్రామానికి చెందిన రెండు చెర్వులను నింపితే రైతుల పంటలు సశ్యశ్యామలం అవుతాయని,తద్వార రైతులకు న్యాయం జరుగుతుందని ముక్తకంఠంతో ఎమ్మెల్యేకు వివరించినట్లు తెలిపారు.

## పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి

*టేకుమట్ల, జనవరి 22, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుటమ్ల మండలంలోని రామకృష్ణాపూర్(వి) గ్రామానికి చెందిన ఆడగాని కిషన్ రావు(65) అనే వృద్ధుడు పురుగుల మందు తాగి సోమవారం మృతి చెందినట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. ఎస్సై, మృతుని కుమారుడు ఆడగాని సాంభశివుడు తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు గత రెండు సంవత్సరాల నుండి పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నాడు. బాధ భరించలేక 21వ తేదీన ఆదివారం సుమారు ఉదయం 8గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగినట్లు తెలిపారు. గమనించిన తన కుమారుడు అడగాని సాంభశివుడు చికిత్స నిమిత్తం చిట్యాల ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. డాక్టర్ చికిత్స చేస్తూ మెరుగైన వైద్యం కోసం ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. కుమారుడు ఆడగాని సాంభశివుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**-చిట్యాల సిఐ వేణుచందర్**

**-రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు**

*రేగొండ, జనవరి 22, ప్రభాతవార్త*



మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని చిట్యాల సిఐ వేణుచందర్ అన్నారు. సోమవారం ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని బస్టాండ్‌లో వాహన డ్రైవర్లకు, ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిట్యాల సిఐ వేణుచందర్ హాజరై మాట్లాడారు. అతివేగంగా వాహనాలను నడపరాదన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే ప్రమాదాల భారిన పడతారన్నారు. రాంగ్‌రూట్‌లో వాహనాలు నడుపొద్దని అన్నారు. త్రిబుల్ రైడింగ్ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడపాలని అన్నారు. ప్రాణాలు విలువైనవని, జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణించాలన్నారు. వాహనాలను అడ్డదిడ్డంగా నడుపుతూ ఎదుటివారి ప్రాణాలను తీయద్దన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సీతరామచంద్రస్వామి పూజలు

*పెద్దవంగర,జనవరి 22,ప్రభాతవార్త*




అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దవంగర మండలంలోని చిట్యాల గ్రామంలో సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఎంపిపి ఈదురు రాజేశ్వరి పూజారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వడ్డెకొత్తపల్లి గ్రామంలో సీతారాములవారికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు ఇచ్చిన పట్టు వస్త్రాలు మాజీ ఏఎంసి మార్కెట్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్,ఉపసర్పంచ్ మొగ్రిగదుడుల శ్రీనివాస్,రైతు కోఆర్డినేటర్ తంగాళ్లపల్లి మల్లికార్జునవారిలు సమర్పించారు.బొమ్మకల్ గ్రామంలో అంగరంగ వైభవంగా సీతారామ చంద్రస్వామికి బొమ్మకల్ సర్పంచ్ దీపిక సోమనర్సిహ్మారెడ్డి, రంగు రాము, గ్రామ పెద్దలు, రామభక్తులు పూజలు నిర్వహించారు.

## వాసవిక్లబ్ ప్రశంసాపత్రం అందజేత

*పెద్దవంగర,జనవరి22,ప్రభాతవార్త*

వరంగల్ వాసవిక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వాసవిక్లబ్ ద్వారా చేసిన సేవలకు గుర్తింపుగా పెద్దవంగర మండల వాసవిక్లబ్ అధ్యక్షులు మాలే మోహన్‌రావుకి వాసవిక్లబ్స్ గవర్నర్ గంప సాంబమూర్తి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు.



# బాల రాముడి ప్రతిష్టను కన్నులారా వీక్షించి తరించిన భక్తజనం

**-ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు**

**-రామనామంతో పల్లెల్లో పండుగ వాతావరణం**

*చిట్యాల, జనవరి 22, ప్రభాతవార్త*

భారతదేశ చరిత్రపుటల్లో లిఖించబడిన అధ్యాయనంగా సోమవారం నిలిచింది. ఐదు తరాల అనంతరం అయోధ్యలో బాల రాముడు కొలువుదీరి భారత ప్రభుత్వంచే ప్రతిష్ఠించబడిన సన్నివేశాలను వీక్షిస్తూ భక్తులు తరించారు. మండలంలోని నైన్‌పాక, జడల్‌పేట, చల్లగరిగ, గిద్దెముత్తారం, ఒడితల, నవాబుపేట, జూకల్ గ్రామాలతో పాటు మండలకేంద్రంలో హనుమాన్ భక్తమండలి, ఆంజనేయస్వామి ఆలయాలలో అయోధ్య రాఆమలయంలో జరిగే ప్రతిష్ట



కార్యక్రమాలను ఎల్ఈడి టివి స్క్రీనింగ్ ద్వారా ప్రత్యేక ప్రసారాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని రాములోరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలరాముడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను వీక్షిస్తూ భక్తులు తరించారు. అనంతరం మహ అన్నదాన కార్యక్రమాలను చేపట్టి భక్తులకు భోజనం సౌకర్యాలను అందించారు. రామనామంతో గ్రామాలన్నీ పులకరించాయి. ఐదు వందల ఏండ్ల నాటి కళ సాకారం కావడంతో భక్తులు తమకాలంలో ఇంత మహోత్తర కార్యక్రమం తాము కన్నులారా వీక్షించేందుకు అవకాశాలు కల్పించిన ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రామాలయ నిర్మాణం కోసం కృషిచేసి జైలుకు వెళ్లిన ఉద్యమకారులను ఈసందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, బుర్ర సదయ్య, వేణుసింగ్, ఎంపిటీసీ కటుకూరి సద్మ నరేందర్, ఎంపిపిద దావు వినోద వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్‌లు మహేందర్, మంజుల, సాయిసుధా రత్నాకర్ రెడ్డి, కామిడీ రత్నాకర్ రెడ్డి, లక్ష్మీ ఐలయ్య, పోషాలు, భక్తులు పాల్గొన్నారు.

# గూడూరు గుడిలో మారుమోగిన రామనామస్మరణ

**గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త**

గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయ ప్రాంగణం సోమవారం భక్తుల రామ నామస్మరణతో మారుమోగింది. అయోధ్య రామాలయంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుక సందర్భంగా లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాంగణంలోని కళ్యాణ మండపంపై లక్ష్మణ సమేత సీతారామచంద్ర స్వాముల విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రీన్ ద్వారా అయోధ్యలో జరిగిన శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట వేడుకను జై శ్రీరాం నామఘోష మధ్య భక్తులు వీక్షించారు. అక్కడ జరుగుతున్న పూజా కార్యక్రమాన్ని, ప్రతి తంతును వివరిస్తూ స్థానిక పురోహితుడు నరేష్‌శాస్త్రి వ్యాఖ్యానాన్ని అందించారు. హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయం నుండి ర్యాలీని ప్రారంభించి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా



కొనసాగించారు. బాణాసంచా పేలుస్తూ జైశ్రీరాం నినాదాలు చేసారు. ఆలయంలో పూజా కార్యక్రమాల అనంతరం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపిడిఓ రోజారాణి, హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్‌లతో పాటు తీర్థక్షేత్ర ట్రస్టు ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు. ముందు జాగ్రత్త చర్యగా స్థానిక పోలీసులు పట్టణంలోని ఆలయాల వద్ద, ప్రధాన రహదారులపై బందోబస్తు నిర్వహించారు.

ఇదిలా ఉండగా మండలంలోని అన్ని గ్రామాలలోని ఆలయాల్లో అయోధ్య శ్రీరాముడి విగ్రహావిష్కరణ వేడుకల సందడి కొనసాగింది.




## వేంను కలిసిన పిఎసిఎస్ చైర్మన్ చల్ల



**గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త**

టిపిసిసి ఉపాధ్యక్షులు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కత్తి స్వామిల ఆధ్వర్యంలో పలువురు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తాజాగా ప్రభుత్వ సలహాదారుగా నియామకమైన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు అర్హులైన వారందరికీ అందే విధంగా క్షేత్ర స్థాయిలో నాయకులు కృషి చేయాలని వేం సూచించినట్లు తెలిపారు. నరేందర్‌రెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి యాకుబ్‌పాషా, మాజీ ఎంపిటిసి శంకర్ తదితరులు ఉన్నారు.

## హైస్కూల్‌ను సందర్శించిన డిఇఓ

**గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త**

గూడూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సోమవారం జిల్లా విద్యాధికారి రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఎస్ఎస్‌సి పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేసారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యార్థులు కష్టపడి చదవాలని కోరారు. డిఇఓ వెంట ఎంఇఓ చంద్రశేఖర్‌ఆజాద్ పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులను ఆదుకోవాలి



**కేసుముద్రంరూరల్, జనవరి22, ప్రభాతవార్త**

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో తమ భూముల నుండి నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే పోతున్నందున తమకు మరోచోట భూమిని అప్పగించాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సంబందిత వినతిపత్రాన్ని తహశీల్దారుకు అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమకు వారసత్వంగా సంక్రమించిన భూముల నుండి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే పోతున్నందున సంతోషంగానే ఉంది కాని తమకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న నష్టపరిహారం చాలా తక్కువగా ఉందని గ్రామంలో క్రయ విక్రయాలు చాలా ఎక్కువమొత్తంలో జరుగుతున్నాయని వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఒక్కో ఎకరానికి రూ.కోటి రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలన్నారు. అదేవిధంగా నష్టపోయిన భూమికి అంతే భూమిని మరోచోట ఇప్పించాలని తమకు వ్యవసాయమే జీవనాధారం అని ఎలాంటి వ్యాపారాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి తగు న్యాయం చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి యాకయ్య, ఎసల్ల వెంకన్న, సురేష్, వీరయ్య, విజేందర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామాలయంలో ప్రత్యేక పూజలు

**గంగారం, జనవరి 22, ప్రభాతవార్త**

అయోధ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట ఉత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కోమట్లగూడెం కోదండరామాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి సీతక్క తనయుడు సూర్యకు ఆలయ కమిటి ప్రతినిధులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఆలయానికి తరలి వచ్చిన గ్రామ భక్తుల సమక్షంలో శ్రీరాముడికి పురోహితుడు కాసుల కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ సైప సురేష్, వైస్ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకుడు బాదం ప్రవీణ్, గ్రామ పెద్దలు, దొర, పటేళ్లు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



## గొల్ల కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి



**కేసముద్రం, జనవరి 22, ప్రభాతవార్త**

గొల్ల, కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలని గొల్లకురుమల పోరాట సమితి(జిఎంపిఎస్) మండల అధ్యక్షుడు కన్నెబోయిన రామకృష్ణ కోరారు. కేసముద్రం మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమల హక్కుల సాధనకై సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి విజయ్, సంఘ ప్రతినిధులు తండా మహేష్, మధుకర్, నర్సింగం, వెంకటేశ్వర్లు, తండ రాము పాల్గొన్నారు.

## కేసముద్రంలో చికెన్ షాపుల మూసివేత

**కేసముద్రం, జనవరి 22, ప్రభాతవార్త**

అయోధ్యలోని రామాలయంలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట ఉత్సవాల నేపథ్యంలో సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో చికెన్ దుకాణాలను మూసి వేసారు. ఈ వేడుకలకు మద్దతుగా అన్ని మతాలకు చెందిన యాజమాన్యంతో ఉన్న చికెన్ మార్కెట్‌ను స్వచ్ఛందంగా మూసి వేసారు. ఈ సందర్భంగా చికెన్ దుకాణాల యజమానులు వెంకటేష్, సమీర్, నగేష్, సుధాకర్, రాజు, చిన్నమోహన్‌లు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా భారతీయులుగా అందరు ఐక్యంగా ఉండాలని, అందుకే తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసామని తెలిపారు.

## కోరుకొండపల్లిలో రామజపం

**కేసముద్రంరూరల్,జనవరి22,ప్రభాతవార్త**

అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరు రామజపం చేశారు. ఈ సందర్భంగా జంజిరాల సోమేశ్వర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులందరు జైశ్రీరామ్ నామస్మరణ స్మరించుకునేలా చేశారు. అయోధ్యలో రామప్రతిష్టతో 500ఏళ్ల నాటి యావత్ దేశ హిందువుల కల నెరవేరిందన్నారు. గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీరామ్ అంటే నినదిస్తూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జీవితభీమా సంస్థ సలహాదారు ఎర్నం శ్రీరాములు, యాసాడి ఉమ, బాలాజిరెడ్డి, సంధ్యా, వల్లభరెడ్డి, శ్రీనివాస్, గురుస్వామి, వీరస్వామి, సారయ్య, కొమరమల్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణీ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**
**-ప్రజావాణీలో 28దరఖాస్తులు స్వీకరణ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రజా వాణీ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జయశంకర్ భూపా లపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపా లపల్లి నూతన కలెక్టర్ కార్యా లయంలోని మీటింగ్ ఛాంబర్లో నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతా లకు చెందిన ప్రజల సమ స్యలకు సంబంధించిన 28దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్క రించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణీలో వచ్చిన దర ఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్క రించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.



# గ్రీవెన్స్ ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,జనవరి22,(ప్రభాతవార్త

మహబూ బాబాద్ జిల్లా కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ సెల్లో ప్రజల నుండి వచ్చిన పిర్యా దులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులను ఆదే శించారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్ సెల్లో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్‌తో కలసి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కేసముద్రం మండలం కోరుకొండపల్లి మహమూద్ పట్నం గ్రామాలకు చెందిన రైతులు వారసత్వంగా సంక్రమించిన తమ భూముల నుండి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే వెళ్తున్నందున అట్టి భూమికి ప్రభుత్వం వారు ఇచ్చే నష్ట పరిహారం తక్కువగా చెల్లిస్తున్నారని ఇట్టి విష యంపై పూర్తి విచారణ చేసి తగిన నష్టప రిహారాన్ని చెల్లించి భూమి కోల్పోయిన మాకు అంతేభూమి వేరేచోట ఇప్పించాలని వారు కోరారు. అదేవిధంగా దోర్నకల్ పట్టణానికి చెందిన మాదా లావణ్య పట్టణ శివారు బంకట్‌సింగ్ తండా, టుంకుతండాలో గల వ్యవసాయ భూమికి సీతారామ ప్రాజెక్టు కింద భూమి తీసుకోగా అట్టి భూమికి నష్టపరిహారం చెల్లించారు కాని అట్టి భూమిని నాలా చేసి ఉన్నందున గజాల చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు. తొర్రూరు మండలం హరిపిరాల గ్రామం భీముతండాకు చెందిన జాటోతు గోపాల్ తన అన్న, అతని కుమా రులు కలిసి తన భూమిలోని హద్దురాళ్లను తీసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమస్య పరిష్క రించి తగు న్యాయం చేయాలని కోరారు. ప్రజా వాణీలో 82ధరఖాస్తులు రాగా పరిష్కా రానికి వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు. ప్రజావాణీలో జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్‌డిఏ పి.డి సన్యాసయ్య, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# పిల్లలపై కుక్కల దాడి ఘటన కలచివేసింది

మొదటి పేజీ తరువాయి :

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని మంత్రి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పిల్లలను ప్రభుత్వ పరంగా చికిత్స అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచిం చారు. ఈ ఘటన అత్యంత బాధా కరమన్నారు. కుక్కలు, కోతుల నియంత్రణకు తగు ప్రణాళిక సిద్ధం చేయా లని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉర్సు దర్గా ఉత్సవాలకు ఏర్పాటు చేయండి**

హజ్రత్ మాషుక్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు విస్తృత ఏర్పాటు చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వచ్చే నెల2,3,4 తేదీల్లో వరంగల్ ఉర్సులోని హజ్రత్ మాషూక్ రబ్బానీ 462వ దర్గా ఉత్స వాలు జరగనున్న నేపథ్యంలో ఈ ఉత్స వాల ఏర్పాట్లను సోమవారం మంత్రి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దర్గాను సర్వాంగ సుందరంగా అలంకరించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయ లన్నారు. ఈ కార్యక్రమంలో డీఈపీ బారీ, ఏసీపీ బోనాల కిషన్, దర్గా పీఠాధి పతులు నవీద్‌బాబా, ఉబెద్‌బాబా, మగ్దూమ్, మోహియోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా బాలరాముడి ప్రతిష్ఠ

మొదటి పేజీ తరువాయి :



ప్రత్యక్ష ప్రసారం చేయడంతో ఇళ్లలో టీవీలకు అతుక్కుపోయి కార్యక్రమం ఆసాంతం వీక్షించారు.

**ఆలయాల్లో పూజలు**

అయోధ్య బాలరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ జరిగిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాత వరణం నెల కొంది. ఆలయాలు, నివాస ప్రాంతాలు, వ్యాపార సము దాయాలు, కాలనీలు, విద్యాలయాలు అంతా రామ మయం అయ్యాయి. పలు చోట్ల రాముడి, సీత, లక్ష్మణుడి వేషధా రణలతో భారీ ర్యాలీలు, శోభ యాత్రలు నిర్వ హించారు. కూడళ్ల వద్ద టపాకాలు కాలుస్తూ నృత్యాలు చేస్తు సంబురాలు చేసుకున్నారు. పలు చోట్ల ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా లైవ్‌లో వీక్షించింది తన్మ యత్వం పొందారు.



# బాధితులకు న్యాయం చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



సమస్యల పరిష్కారం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధి తులకు న్యాయం జరిగేలా సమర్థవంతంగా పని చేయా లని జయశంకర్ భూపా లపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు. సోమ వారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 12మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబం ధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితుల సమస్యలపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకొని నివేదికను అంద జేయాలని ఆదేశించారు. అలాగే ప్రజలు పోలీసుకలు శాంతి భద్రతలను కాపడడంలో సహకరించాలని ఎస్పీ కిరణ్ కోరారు

## ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి :



. కంప్యూటర్లలో వ్యాక్సిన్ కొరకు నమోదైన గర్భిణీ స్త్రీల వివరాలను, స్టోర్‌రూంలో మందుల నిల్వలను పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసి పలు వివరాలను వైద్యా ధికారిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి తీగలవేణికి వెళ్లిన కలెక్టర్ పిహెచ్‌సిని, జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పిహెచ్‌సి ఆపరేషన్ థియేటర్‌ను, జనరల్ వార్డును పరిశీలించారు. ఈ ఆసుపత్రి ద్వారా రోగులకు అందిస్తున్న సేవల గురించి వైద్యాధికారిని క్షుణ్ణంగా అడిగి తెలుసు కున్నారు. హైస్కూల్‌లో ఉపాధ్యాయులను సమావేశ పరచి పలు అంశాలను సమీక్షించారు. పాఠశాలకు గణిత ఉపాధ్యాయుల కొరత ఉందని హెచ్‌ఎం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆ దిశగా చర్యలు చేపడ తామని తెలిపారు. తరగతి గదుల్లో నిర్వహిస్తున్న డిజిటల్ క్లాసులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గూడూరు సిహెచ్‌సిని సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆక్సిజన్ ప్లాంటు నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట డిఎంహెచ్‌ఓ అంబరీష, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ రోజారాణి ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను సత్వరం పరిష్కరించాలి

**- కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాల్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ రాధికగుప్తా, అధికారులు పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 45 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన విన తులను ఆయా శాఖల అధి కారులు త్వరి తగతిన పరి ష్కార చర్యలు తీసుకో వాలని ఆదే శించారు. ఈ కార్య క్రమంలో డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్, ఇతర శాఖల అధి కారులు పాల్గొ న్నారు.

